దీపికచందా సం॥రం ౩ జమ ౦—౦.

సంపుటము. V | ఆగష్టు 1915. రాజమండ్రి. | సంచిక. ౮.

# మానవసేవ.

పత్రికాసంపాదకులు
కవిరాజు శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారు
నాళము కృష్ణారావుగారు

---

విషయములు.

---

1. ఇల్లాలు—కంటు లక్ష్మీకాంతంగారు

2. అమలసగ్ర—నందూరి మూర్తిరాజుగారు

3. కావేరీచరిత్రము—కవిరాజుగారు

4. హరిశ్చంద్రోపాఖ్యానము—వీరశరభకవి

Printed at the V. N. PRESS, Rajahmundry
& Published by Kaviraj S. Krishnamoorty Sastri.

# ప్రధాన రాజపోషకులు.

శ్రీరాజా వాసిరెడ్డి శ్రీచంద్రమౌళీశ్వర ప్రసాద్ బహద్దర్

మన్నెసుల్తాన్, మన్నెవార్, సర్దేశముఖ్ సర్కార్,

ముర్తుజానగర్, చింతలపాటివంటుజమీందారువారు.

ముక్త్యాల.

## రాజపోషకులు

1. శ్రీరాజా నాయని వేంకటరంగారావుబహద్దరువారు. మునగాల.
2. శ్రీ శ్రీపింగళి వేంకటరామరెడ్డిగారు జమీందారు. వడ్డెపల్లి. నైజాం.

## పోషకులు

1. శ్రీరాజా వెలుగోటి ముద్దుకృష్ణయాచేంద్రబహద్దరువారు. వేంకటగిరి
2. శ్రీరాజా కోటగిరి వేంకటకృష్ణారావుబహద్దరువారు. గంపలగూడెం.
3. శ్రీయుత కొవ్వూరి చంద్రారెడ్డిగారు, జమీందారు. నిడదవోలు.
4. శ్రీయుత తమ్మన మాణిక్యముగారు. ఏలూరు.

## అభిమానులు

1. శ్రీయుత అద్దేపల్లి లక్ష్మణస్వామిగారు. రాజమండ్రి.
2. శ్రీయుత అద్దేపల్లి హరిశ్చంద్రుడుగారు. కాకినాడ.
3. శ్రీరాజా శ్రీఉయ్యూరు మైనరు జమీందారుగారు. నూజివీడు.
4. శ్రీరాజా బలుసుబుచ్చిసర్వారాయుడుబహద్దరుగారు. కపిలేశ్వరపురము.
5. శ్రీయుత తోట రామచంద్రయ్యగారు. పూళ్ళ
6. శ్రీయుత డి. పానకాలరావుగారు. సామర్లకోట.
7. శ్రీయుత వనమాలి జగన్నాథముగారు. రంగూను.
8. శ్రీయుత శ్రీఆంధ్రమహాజనసభ. రంగూను.

గ్రంథబాహుళ్యవ్యాసంగముంగలవాఁడు. ఈయూరిసపుడపుడుజరుగుచుం డుసభావేదికల నలరించుచు విద్యానీతిప్రముఖవిషయంబుల నీయన చక్కఁగ నుపన్యసింపఁగలవాచాశక్తి గలిగియుండుటచేఁ జదివినవారును జదువుచుండువారు నీయనయం దనురాగకలితులై యుందురు. కవిత్వమందు నీయనకుఁ గొంచెము ప్రవేశము కలదు. చూచువారికి సగముల్లౌక్యుఁడుగను సగము వైదికుఁడుగను దోఁచుచుండును. ఈయనయుద్యోగారంభ ప్రభృతి వీరిగృహకృత్యములు చక్కఁగ నెఱవేరుచుండును. పూర్వార్జితమగునగ్రహారభాగమునుండి వచ్చుచున్న సాంవత్సరికశతమానమునకుఁ దోడుగ నితఁడు లోనరించుపండితసన్మానములచే నిప్పటివఱకును గుటుంబయాత్ర జరుపుకొనుచుండిరి. ఇప్పుడు కుటుంబవ్యయములకు లోపము లేకుండ జరుగుచుండెను గాని తెలివి కలిగియుండినను మాటతొందరనాపఁజాలని జగదంబగారియలవాటు వీరియింట నపుడపుడు డంకురింపఁజేయుచిన్నకల్లలు గణపతిశాస్త్రిగారిశాంతస్వభావమువలనను పరులదోషములనెన్నక స్వలోపములఁ బరికించి సవరించుకొనునలవాటువలనను వృద్ధి గాకుండెను.

ఈసందర్భముల నెల్ల నెఱిఁగియుండినమనకృష్ణాబాయి తనప్రవర్తనయందును బన్నియుండును నెట్టిమార్పు లోనరించుకొనిన నుభయదేశములందును మంచిపేరు తేఁగలనా యని విచారించుచు నోరిమిగలపట్టుదల సర్వకార్యసిద్ధి నొనగూర్చు నని నిశ్చయించి బండి దిగుటకుఁ బ్రయత్నించుచుండెను.

ఉదయ మేడుగంట లైనది. జగదంబగా రప్పటికె యింటిపని నెల్లఁ దీర్చి తటాకంబున కరిగి స్నాన మాచరించి నీ రెత్తుకొని రాఁ దలంచి బిందె చేఁబూనెను. వాకిట బండి నిలచెను. ఆమె వెళ్ళుట మాని యిటు చూచుచుండెను. కృష్ణాబాయి ముందుగ బండి దిగి లోని కరిగి తాను పాదప్రక్షాళన మొనరించికొనివచ్చి యత్తగారికి నమస్కరించి క్షేమవార్తలరసి తండ్రిగారికిఁ గాళ్ళుకడుగుకొన నుదక మిచ్చి తనయత్తగారివెంట

చెఱువున కఱుగ నుద్యుక్తయై మఱియొకబిందె నరసి దెచ్చి తానును స్నానముచేయఁబోలు నని యెంచి చేలంబు మార్చ నుద్యమించెను గాని జగదాంబగారు వల దన మానెను. కన్నవారియింటనుండి తాను ధరించి వచ్చిననూతనవసనంబుతోడ నత్తగారివెంట నరుగ నిలచెను.

జగదంబయు వియ్యంకుని కుశలప్రశ్నాదికము లడిగి స్నానార్థము బయలువెడలునప్పటికి బంధువులరాక నిరీక్షించుచు శాకాదికములకొఱ కంగడివీధి కరిగినమహాదేవశాస్త్రిలువారు లోనికివచ్చి “ ఓహోహో బావగారు క్షేమముగ వచ్చినారా? అందరు కుశలమెగద. మార్గమునం దాయాస మేమియు లేకుండ ననుకున్నట్లు ప్రయాణము సాగినదికద” అని వియ్యంకు నడుగ నాయనయు దరహాసాంకురాలంకృతాననుండై “తమ యాశీర్వచనమహిమచే మేమందరము కుశలులమె” యని చెప్పుచు లేచి నమస్కరించి సగ మాలింగన మొనరించి విడచి నిలచెను. తనయుత్తరీ యాంచలంబుల ముడిచి తెచ్చినశాకంబుల మహానసంబుననునిచి యాయన మరలివచ్చునప్పటికి చాటున కరిగియుండినకృష్ణాబాయి యవనతవదనయై వచ్చి దూరంబున నిలచి మామగారికి వందనం బొనరించునంతలో నత్త గారు వాకిలి దాటినందున నీమెయు బిందెఁ జేబూని యత్తగారిం గలియ నరిగెను.

కృష్ణాబాయి—“మఱదిగారు కుమారయ్యకనుపడలేదు.”

జగదంబ—“అబ్బబ్బఇంటవద్ద మహాఅల్లరి మొదలుపెట్టినాఁడు. అదివడలేక చదువురాకున్నా మానె అల్లరైనాతగ్గఁగలదని మనపొరుగున మల్లయ్యావంతులబళ్లో అప్పగించినాము. అన్నానికి కేకవేస్తే పరుగెత్తుకొనివచ్చి కంటసే పుండి మరల బడికి పరుగెత్తుచుండును. వెళ్ళటానికి మాత్రం మా రాము చెయ్యఁడు బళ్ళోకి వెళ్ళేటప్పుడు కొంచెము చిఱుతిండి తండ్రిగారల వాటు చేసినారు. అందువల్ల మరింతత్వరగా బడికి పరుగెత్తుకొని పోతూ వుంటాడు. పెద్దవాఁడు రెండేండ్లనుంచి చద్ది మానినాడు. తినకుండాఆయన

తిని యీయన తమతమబళ్ళలోనికి వెళ్ళినారు." ఈమాటలు చెప్పుచు జగదంబ వేవేగ నడచుచు వెళ్ళుచుండినందున నామాటలు ముగియునప్పటికి వారు తటాకాంచలంబుఁ జేరిరి.

ఆయూర నిరువదిబ్రాహ్మణగృహంబులు కలవు. అందుఁ బది యిండ్లవారు వీరిబంధుకోటింజేరినవారు. తక్కినవారు శాఖాంతరులు. వీరందఱును మిక్కిలి మైత్రి కలిగి యక్కరల నొకరి కొకరుసహాయభూతులై వర్తించుచుందురు. ఆయూరిబ్రాహ్మణస్త్రీలు స్నాన మాచరించి తడిమడుగులు గట్టి పానోదక మిండ్లకుఁ జేర్చుసమయమున నచట పెక్కురు కలియుట వాడుక. నేఁటిదినమునను వాడుకవెంటఁ గొందఱును కాశీవారి కోడలు వచ్చి యిపుడే బండి దిగి చెఱువున కరిగెనని విని యామెం జూడ వలె నని కొందఱు లేఁబ్రాయంపుటంగనలు పని కల్పించుకొని బిందెలు చేఁబూని తీర్థగ్రహణార్థముగఁ జెఱువువద్దకువచ్చిరి.

ఆతటాకమునకు రాతిమెట్లమర్పఁబడి యుండెను. అవి యెనిమిది మూరలపొడవునమాత్రము మలుపురాళ్లతో నమర్చఁబడిన వగుటచే నందఱు నొకసారిగ లోని కరిగి తమతమపనులు దీర్చికొని మరలిపోవ నవకాశము లేదు. అటులనె కోమటులకు వేఱుగను శూద్రులకు మఱియొక యెడను మెట్లమర్పఁబడి యున్నవి. అట్లు లేనపుడు వీరు చాలా చిక్కుపడుచుండెడివారు. మెట్లులేనితావుల మిక్కిలి వరకటమును లోతునుబురదయు నుండుటచే నెవరు నట్లు దిగుటకు సాహసింపరు. వితంతువులు శిరస్స్నాన మాచరించి నీళ్లుగారువస్త్రములతో బిందెలు ముంచుకొని వెడలువారుగను పుణ్యస్త్రీలలోఁ బెక్కండ్రు కంఠస్నానముమాత్ర మొనరించుచుండువారుగ నుండుటచే శిరస్నాతులు వెలువడువఱకుఁ దక్కినవారు తీరంబులం డిగక నిదానించుచుండిరి. ఈవిరామంబున నచటఁజేరినస్త్రీజనంబులు లోకాభిరామాయణపారాయణం బొనరించుచుందురు. జగదంబగారు ముందుగ మెట్లు దిగి శిరస్స్నాన మాచరించి

బిందె ముంచి మెట్లపైన నిలచియున్నకోడలి కందించి మరల స్నానము చేసి రెండవబిందె ముంచ నున్నపు డొకవితంతువు.

“జగదంబగారు నేఁడు మీయింట (అని యాఁగి) నేఁటిదినం చెరువునకు వచ్చి శిరస్నానము చేసినారు. ఇది దురాచార మనియు పితృ దినములందుఁ దప్ప ఆర్ద్రవస్త్రముతో నేపనియునుఁ జేయరా దనియును మహాదేవశాస్త్రులువారు చెప్పచుండ నేను విన్నాను మీరును రోజూ యింటివద్దనే స్నానం చేసి మడి గట్టుకొని బిందెలోఁ గొంచెము నీరుంచి వచ్చి అది పారబోసి బిందె తొల్చుకొని నీళ్లు ముంచుకొని వెళ్లుతూ వుండేవారుగద. ఇవ్వేళ మార్పు చేసినారు”? జగదాంబ—“ఇవ్వేళ్ల మా అన్నగారు వచ్చినారు. కమలాపురమున మంచినీళ్లు వీధులవెంట చేరవేసే అవసరం లేదు. వారును చాల శిష్టాచారసంపత్తిగలవారు. కోపంచేస్తే మానె అని స్వతంత్రించి యివ్వేళ తలవేళ్లా స్నానం చేశాను.”

వితంతువు—“నేఁటిదినం మీవియ్యంకుఁడుగారు కోడలిని తీసుకుని వచ్చారూ? సరే: మహాదేవశాస్త్రుల్లుగారిది మహాపట్టుదల. ఆడవాండ్లు తడిబట్టతో నేపని చేయరా దని చేస్తే అది దురాచారమేగాకుండా పాతకంకూడా కలుగుతుం దని తడిగుడ్డతో చేసినవంట భోజనం చెయ్యరా దని కూడా చెప్పి కొందఱిని వప్పించడముకూడా నేనెఱుఁగుదును. అప్పటినుంచి నే నాపద్ధతి మానివేశాను. ఇప్పటివారు ఒకర్ని చూచి ఒకరు ఆచారంపేరు పెట్టి నీళ్లు కారూతూ తడిబట్టలతో వీధులవెంట నీళ్లు తేవటం ఇంటిపను లన్ని చేసుకోవటం అది నీరుకారటం అదిపోగానే యింకొకబిందెడు పైన పోసుకుంటూ వుండటం మనం చూస్తున్నాము కదా. అతి ఆచారం అనాచారానికే అని నకరికి తోచదు. ఇట్లా కొన్నాళ్ళు సాగేనప్పటికి వంట్లో వాతం చేరి మంచం ఎక్కినపు డిట్టివారికి చాకింటిగుడ్డ లైనా దొరకవు మురికిగుడ్డలతో మంచావద్దనే అన్నీ. ఆవీధివారికి టమ్మగతి చూస్తుండలేదా. నా కెందుకమ్మా ఇందులో

కొందఱికి కోపాలు వస్తవి. నేనుమాత్రం శాస్త్రుల్లగారిమాటను గురిచేసుకుని ఆరేసినబట్ట కట్టుకుని కాశిని నీళ్ళుంచి బిందె తీసుకునివచ్చి అవి పారఁబోసి మంచినీళ్ళు తీసుకుని పోతూవుంటాను ఎవరైనా నావంటివా రెత్తిపొడిస్తె వాండ్లు మళ్ళీ నో రెత్తకుండా శాస్త్రుల్లగారిపద్యం యాకరువు పెట్టుతూ వుంటాను. పితృదిన మందుతప్ప-మరచిపోయినా నండి నోట్లో ఆడుతూవున్నది. జ్ఞాపకము రాలే దమ్మా. శానాళ్లనాడు మహాదేవ శాస్త్రుల్లగారు బళ్లో చదువుకునేపిల్ల లందరికి ఒకఆట్టైశుపునాడు వర్ణించవలసినపద్యంగా వ్రాయించి పంతులు వప్పగించుటకునేటట్టుగా చేశారు. ఆపద్యం అందరికి వచ్చునని బళ్లోపిల్లలకు వ్రాయించి పెట్టినారఁట. అప్పుడు మాఅబ్బాయి బడిపెద్దగా వుండేవాఁడు. వాఁడు వల్లిస్తూవుంటే విని పట్టుకున్నాను. అప్పుడు బాగానే వచ్చింది. ఇప్పుడు కొన్నితప్పులు పోతయ్యని భయము. అందుకని యిప్పుడు చదవటం లేదు. ఇప్పుడా? యిర్వై యేండ్లనాటిమాట.”

జగదాంబ—“మరచిపోతే మాన్నారు లెండి వచ్చినమట్టుకు చదవండి. మనమేగా. బాగారాలే దని నవ్వేవా రెవరు.” వితంతువు తనకు చదువుటకు సరిగా రానిపద్యము నిట్లు చదువఁదొడగెను. అటు నిటు పారఁజూచి నవ్వేవారు లే రని తెలిసికొని

* “పితృదినాల్లోతప్ప తడివల్వతోటె యేమిచేసినా
పాతకం అని మునీశ్వరులు శాస్త్రాల్లో రాసినపద్ధతుల్
చిత్తములో నుంచక తడిబట్టలు కట్టి అంగనల్
నీరు తెచ్చుట వంటచేయుట దోష మెల్లెడన్.”

---

*ఉ. పైతృకమందుఁ దప్ప తడివల్వలు దాలిచి యెద్ది చేసినఁ
బాతక మౌ నటంచు మునివర్యులు పల్కినశాస్త్రపద్ధతుల్
జేతము దూఁగనీక తడిచీరలతో మడియంచు నంగనల్
బ్రీతిగ నీరు దెచ్చుటయు వంటయొనర్చుట దోష మెల్లెడన్. పు

"ఎట్లాగో వెళ్లదీశానండి. ఇంటికిపోయి మావాణ్ణి చదువమని జ్ఞాపకం చేసుకోవాలెను. చూశారా పితృదినాలలోతప్ప తడిబట్టతో యింటి పనులు చేయుట గొప్పపాతక మని చెప్పేవరకు అమ్మలక్క లంతా మోహ మింత చేసుకొని మళ్లీ నోరెత్తరు."

ఈమాట లనునప్పటికి వీర లత్తాకోడండ్రు చెఱువుగట్టెక్కిరి. చెఱువువద్దినిదానమునకు మనకృష్ణాబాయి త్వరపడుచుండెను. వితంతువు పద్యము చదువునపుడు దానిసరియైనరూపము తెలిసికొనవలెనని యను కొనెను గాని భర్తగారిని జూడవలెననుమనోవేగ మితరవిషయముల మరచున ట్లొనరించుచుండెను.

అప్పటి కెనిమిదిగంట లైనది. పదిగంటలకుగాని పతి యింటికి రాడని తెలిసియు మనంబునంగలయాతురతచే నిటునటుఁ గనులఁ ద్రిప్పి చూచుచు మెల్లగ నడచుచుండెను. ఏమియుఁ దోపక యత్తగారితో "గడచినబొమ్మలపండుగకు నే నిచటికి వచ్చినపుడు కుమారయ్య నన్ను వదలలేదు. ఎప్పుడు నావద్దనే యుండి నన్ను కథలు చెప్పు మనియుఁ, జూచినప్రతిపదార్థమునుగురించి వివరముగాఁ జెప్పు మనియు బాల్యప్రశ్న లడుగుచు నాతోఁ గూడఁగూడఁ దిరుగుచుండెడివాఁడు. మంచియూహ కలదు. అప్పటికే యింటఁగలప్రతివస్తువు నెందుకుఁ బనికివచ్చుననియు నెచటనుండి తెచ్చినదియుఁ జూచినజంతువులనుగురించియే కాక చంద్రుఁడు నక్షత్రములు మొదలగువానింగూర్చి నన్ను జెప్పు మని యూరక ప్రశ్నలు వేయుచుండెను. కొన్నివిషయములు నాకుఁ దెలియక "మీతండ్రి గారి నడిగిర మ్మ"ని పంపుచుండెడిదానను. వారును నేను వినునట్లుగ వివరించి చెప్పుచు వచ్చిరి. అందువలన నే నెన్నియో సంగతులు తెలిసి కొని తరువాత నావివరములం దెల్పుచున్నచిన్నపుస్తకము లెన్నియో చదివి తిని. ఆచిన్నవాఁ డడుగువఱకు నా కాజ్ఞానమే లేకయుండెను. ఇప్పుడు కొద్దిగఁ దెలిసికొనుటచే. తలఁచికొనినపు డెల్ల నా కది బహుసంతోషకర

మగుటకాక కుమారయ్య యెప్పుడును గన్నుల మెదలుచుండున ట్లుండును ఔనుగాని కుమారయ్య కక్షరాభ్యాసముచేసిరా యేమిటి ?

జగదంబ—“మొన్న వైశాఖశుద్ధ సప్తమి గురువారం మంచి దని నాఁడే పుట్టువెంట్రుకలు తీయించి తండ్రిగారే అక్షరాభ్యాసం చేశారు. గణపతి పెద్దవాఁడైన వెనుక నేఁటి కీకసికందుతప్ప వెనకా ముందూ లేదాయెను. వేడుకలు వట్టిరోజున రావు. మావాండ్లూ అందఱు చుట్టాలు రానిది వల్లకా దని నేను యెన్నివిధాల చెప్పినా మీమామ గారు వినలే దమ్మా. ఏమైనా అంటె నానోరు బైటపడుతుం దని లోపల లోపల మింగి ఊరుకున్నాను” అని విచారసూచకముగ కన్నులొత్తుకొనుచు నడచుచుండెను.

కృష్ణ—మామగారిది మిక్కిలి పట్టుదల యనియును ముందు చూపు మెండనియు రేపు కలదనుమాట మఱువ రనియు మానాన్న గారు తఱుచు ప్రస్తావించుచుందురు. ఊరందరికిని వారు చెప్పఁగలవారైనపుడు వారికిఁ జెప్పఁగలవా రెవరు? “వేడుకల కెక్కువైనవాఁడు కలకు తక్కువగు” నని కమలాపురిలో మాయింటిపొరుగు వెంకమ్మగా రెపుడు ననుచుండును. ఇందుంగూర్చి మానాన్నగారికి నెక్కువపట్టుదల కలదు. మాయమ్మగా రెన్నివిధములనో యనుచుండును గాని యందుల కాయన కన్నులముందర వేడుకల కతిధనము వెచ్చించి ఋణములపాలై సంసారస్థితి నసతివాడలు చెడగొట్టుకొన్న వారిపేరులు వల్లెవేయుచుందురు.

జగ—మీమామగారు అదేవతమ్మ పుట్టివెంట్రుకలుతీయటం చౌలకర్మట. అది ఉపనయనంనాఁడు యథావిధిగాఁ జేయక తప్ప దఁట. అక్కఱలేనివెచ్చాలు అవసరంలేనివేడుకలు వల్లకా దనిపట్టుపట్టినారు. ఆడవాళ్లం మాట లనగలంగాని యేమి చేయగలం. గణపతి కూడాతగు మాత్రం పండుగ చేయించండి నాన్నగారూ అని యెంత చెప్పినా వినలేదు

కొన్నిశ్లోకాలు పద్యాలు చదివి సమాధానం చెప్పి ఊరుకున్నారుగాని వినలేదు."

ఈమాట లగునప్పటికి వా రిల్లుచేరిరి. పెనిమిటి యింటికిరాఁగల సమయము కాకున్నను నేమాత్రమైన నలికిడి యైనపు డెల్ల భర్త రాకయే యని యెంచుచు వీథివాకిలిం గనిపెట్టుచు వంటచేయుచున్నయత్తగారికి వలయుపదార్థము లందించుచు నిమేష మొకగంటగఁ గడపుచుఁ బతిరాక నిరీక్షించుచుండెను.

వంట సగ మగునప్పటికిఁ బడిగంటలు సమీపించినది. కుమార య్య బడినుండి పరుగెత్తుకొనివచ్చి వదినెగారిం గాంచి కౌఁగిలింప నురికి "మరచితిని బళ్ళోగుడ్డ లని" తాఁదొడిగినచడ్డి విడచి మరియొకటి దొడిగి యదిపూర్తిగ బిగించకనే వేగముగ వచ్చెను. కృష్ణాబాయియు సతని నెత్తి ముద్దాడి "మీ రిపుడు పుట్టుశాస్త్రిలుగారు. జేపె గట్టిశాస్త్రులగా రగుదురు." అని యాచిన్నదానికొఱకు కన్నవారియింటనుండి తెచ్చిన మధు రాపూపములం గొన్నింటి నిచ్చెను. అది తినుచు కుమారయ్య "ఏమండి వదినెగారూ! శానాళ్ళకు వచ్చినారు. ఇఁక యిక్కడనె ఉండాలె. ఈసారి వెళ్ళనివ్వను."

కృ—ఈసారి యిచట నుండుటకే వచ్చితిని. కాని బడిగుడ్డలతో నన్ను దాఁకుటకు సంశయించితి రేమి?

కు—బళ్ళోగుడ్డలు యింట్లో కలపరా దని నాన్నగారు చెప్పి నారు. ఎర్రచడ్డి యింట్లోతొడుక్కోవటానికిని బళ్ళోకిపొయ్యేటప్పుడు తొడుక్కోవటానికి నల్లనివి కుట్టించినారు" అని తాను దొడిగినయర్ర లాగుఁ జేయిపెట్టి చూపెను.

కృ—బడిలోనిగుడ్డల నింట నేలకలపరా దని యడిగితిరా?

కు—"అడిగినాను. నాన్నగా రన్నారుకదా బళ్ళో చాలామంది పిల్ల లుంటారా. వాళ్ళల్లో కొందరికి మనకుఁదెలియని అంటురోగా

మఱియు.

ఆ. వె. పుట్టువారలెల్ల ♦ గిట్టుట ధర్మంబు
నిదియు నీ వెఱుంగ ♦ వే కుమార!

అమల—ఔను. అమ్మా! ఈధర్మ మందఱు నెఱింగినదే.

రాణి—ఎఱింగియున్నదాని ♦ కింతగా వగమన
ట్లగపడియెడ వేల ♦ ననుగుపట్టి.

అమల—తల్లీ! అట్లుకనఁబడుచున్నాఁడ నందువా?

సీ. కన్పడుటేకాదు ♦ కన్నతల్లీ యిది నిక్కంబె పటనంబు ♦ నే నెఱుంగ
మలినవస్త్రంబులు ♦ మలినాంగకంబులు శోకచిహ్నంబులు ♦ శోషిలుటలు
కన్నీటిధారలు ♦ గడువేడియూర్పులు బుడిబుడియేడ్పులు ♦ మున్నగునవి
వెన్నియైనను గాని ♦ యేర్పరింపఁగఁజాల వమ్మ నామదినున్న ♦ యట్టివగపు
గీ. పైనఁజెప్పినవన్నియు ♦ వట్టివగలు
వాని నేరైన నటియింప ♦ వచ్చుఁగాని
నాదుమదిలోనఁగట్టిగా ♦ నాటియున్న
దలవిగానట్టిదుఃఖమో ♦ యమ్మ వినుమ.

రాజు—కాలధర్మమునొందిననీతండ్రియందు నీ కిట్టివిశ్వాస ముండుట శ్లాఘాపాత్రమే గాని.

ఉ. తండ్రినిఁబూర్చి నీ విటులఁ ♦ దద్దయు దుఃఖము నొంద నౌనె? నీ
తండ్రికిఁ దండ్రి పోఁడె యల ♦ తండ్రియుఁ దండ్రిని గోలుపోఁడొకో
దండ్రి! యి దొక్కనీతలనె ♦ ధారుణి గల్గెనె యొండ కైరో యా
తండ్రులు తాతలున్ వరుస ♦ దాతకునైన గణింప శక్యమే.

ఆ. వె. చనినవారికొఱకుఁ ♦ జనకయుండినవార
లార్తినొందుటుచిత ♦ మౌనుగాని
విధివిరామ మడిగి ♦ విడువక కలకాల
మొక్కరీతి వగచు ♦ చుంట తగనె?

అట్లు వగచుట మగంటిమి కాదు. పరమార్థమునకా హాని. అది సరికాదు. అట్టివాని హృదయము ధైర్యవిరహిత మనియు, మనసు క్షమాశూన్య మనియు, బుద్ధివివేకవిహీన మనియు, భగవంతుఁడు దలంచును.

ఆ. వె. సృష్టి కాదినుండి ♦ యిటుచావు పుట్టువుల్
ప్రకృతిసిద్ధము లయి ♦ పరగువప్పుడు
తగవె వగవ సతతముఁ ♦ దప్పనట్టిమృతికి
లాభ మేమి దాన? ♦ లోభ మేల?

క. ధృతిచెడి శిశుగతి నేడ్చిన
గతియించినవానియాత్మ ♦ కలమట గలుగున్
మతిమంతు లొప్ప రీస్థితి
యతివిపరీతంబు దైవ ♦ మటులనె దలఁచున్.

కనుక కుమారా! నామాట విని నిష్ప్రయోజనమైన యీదుఃఖమును మాని నేనే తండ్రి ననుకొనుము. రాజ్యమునకు నీవే ముఖ్యుఁడ వని లోక మెఱుంగుదురుగాక! నిక్క మగుపుత్రవాత్సల్యముతో నేను నిన్ను బట్టభద్రునిగాఁ జేయువాఁడ. నీవు విధానపుర పరిసరమునకుఁ బోవ నెంచుట మాకెంతయుఁ గిట్టదు. మాప్రార్థన విని యీయుద్యమమును మాని మాకన్నులు చల్లగా మాయెదుట సభ్యుఁడవై, కుమారుఁడవై, యాప్తుఁడవై మెలంగుము.

రాణి—అమలవర్మా! తల్లినైననాప్రార్థనమును వ్యర్థపరుపకుము. నిన్ను బతిమాలుకొందును. విధానపురమునకుఁ బోవలదు నాయనా!

అమల—సర్వధా మీకు విధేయుఁడను.

రాజు—కుమారా! చక్కనిసమాధానమును జెప్పినాడవు. నామనను చల్లఁబడినది. నాయనా! మావలెనే నీవును ధర్మార్థమున నుండుము. దేవీ! రమ్ము. శాంతమైనట్టియు, స్వచ్ఛందమైనట్టియు, నీతనిప్రత్యుత్తరము, నామనస్సున కమితానందము నొడఁగూర్చినది. నేఁడు మనకుఁ గలుగుసంతోషమును మన ఫిరంగులు నాకలోకమునకుఁ జెప్ప నచ్చట నున్న దేవదుందుభులు ప్రతినాద మీయవలెను. రమ్ము.

[అమలుఁడు గాక యందఱు నిష్క్రమింతురు.]

అమలు—వజ్రకఠినమైనయీపాడుశరీరము కఱఁగి నీరైన బాగుండదా! ఆత్మహత్యదోషావహం బని భగవంతుఁడు శాసించియుండకపోయినను మేలుగా నుండును. ఓభగవంతుఁడా! ఈలోకవర్తనమంతయు విపరీతముగాను నిష్ప్రయోజకముగాను మోదరహితము గాను, శ్రమాపాదకముగాను 'దోచుచున్నది. ఛీ! ఛీ! ఈలోకము గచ్చపొదవంటిది. ఎచ్చటఁ జూచినను బొమ్మచెవుతువలెఁ బాపము పెరుఁగుచున్నది.

ఉ. అంతకు నింత వచ్చెఁగద ◆ యాతఁడు వోయి ద్వితీయమాసమే

నంతము నొందలే కకట ◆ యానృపుఁ డామహనీయుఁ డేఁడ ? యీ

హంత నృశంసుఁడేఁడ ? కమ ◆ లాప్తునికిన్ మఱి కాంతిపుర్వ్య కు

న్నంతటి యంతరంబు గల ◆ దక్కట ! దక్కెతె వీని కమ్మరో !

ఆమహనీయునకు నీయం దెంత ప్రేమ ! నీపై గట్టిగా గాలివైనసోకనీయనొల్లనివాఁడు హా ! ఏమి కలియుగము. ఇట్టివైపరీత్యములు చూడ నయ్యెఁ గదా ! తినినకొలఁది నాకలి యొక్కవైపరీతిని నీవు మాతండ్రిం బట్టుకొని వ్రేలాడుచుండెడిదానవు—అట్టిదాన వొక్కనెలలో—అబ్బ !—ఆలోచించిన జపలత్వమే స్త్రీయై జన్మించినట్లు తోచుచున్నది. ఒకనెల యయ్యెనో లేదో. కన్నీరు మున్నీరుగా నేడ్చుచు—అట్టియామె—

తే. గీ. రుద్రభూమికి శవముతో ◆ రోదనంబు

సేయు చేగినశ్రమ యైనఁ ◆ బాయకుండ

నింతి కాంతునితమ్మని ◆ నెంతొ పేర్మిఁ

బెండ్లియాడెను నింతకున్ ◆ బెద్దకాల

మడవిజంతువు లైనను ◆ నార్తినొందు.

ఆపుణ్యునికి వీనికి నెంత యంతర మున్నది. హా స్త్రీమశకాంతరముగదా ! ఒక్కనెల లోపున ఆపాపిష్ఠికన్నులనుండి కారెడు కలుషబాష్పముల తడియారకమునుపే వివాహ మపేక్షించినది. ఓహో ! ఎంతపాపపుఁజేఁత. ఇది ముప్పునకే వచ్చినది హృదయమా ! ఆఁగుము. నేను మాటలాడరాదు.

(ప్రవేశము. హరేశుఁడు, మారశీలుఁడు, పర్ణాదుఁడు.)

హరేశ—దేవరకు జయ మగుఁగాక.

అమల—నిన్నుఁజూడఁ జాలసంతోష మయినది హరేశా ! హరేశుఁడవేనా లేక నేను మఱచిపోయియుందునా?

హరేశ—దేవా ! మీసేవకుఁడనగుహరేశుఁడనే.

అమల—అయ్యో మిత్రమా ! నన్ను నీవు వట్టే పిలువవలయు నని నాకోరిక విధానపురమునుండి యిం దేల వచ్చితివి. హరేశా ! మారశీలుడా ?

మార—చిత్తము ప్రభూత్తమా.

అమల—(హరేశునితో) నిన్నుఁ జూచుటకుఁ జాల సంతోషముగా నున్నది

నీకు మేలు కలుగుఁగాక! కాని విధానపురమునుండివచ్చి యిచ్చట నేమి చేయుచు న్నావు.

హరేశ—పని యేమున్నది? సోమరినై తిరుగుటయే.

అమల—నీశత్రువయిన నట్లు వచింపలేఁడు. నీకు వ్యతిరేకముగఁ జెప్పి నన్ను నమ్మించునంతటిపాపమునకు నీ వొడిగట్టను గాదు. నీవు సోమరివిగా వని నే నెఱుంగుదును. కాని నీ కిక్కడ పని యేమి? నీవు తిరిగి పోవులోపల నీకుఁ గావలసినన్ని విశేషములు తెలియును లే.

హరేశ—దేవా! మీతండ్రిగారియపరకర్మఁ జూడ వచ్చినాడను.

అమల—సహపాఠకా! నన్ను వెక్కిరింపకుము. మాయమ్మగారివివాహమును జూడ వచ్చితివి కాబోలును.

హరేశ—అదియు నప్పుడే తటస్థపడినది దేవా!

అమల—హరేశా! నీది ధనాశ! లోభమువలన నట్లు జరిగినది. శ్రాద్ధపుగారెలే స్థాలీపాకమునకుగూడఁ బనికివచ్చును గదా యిట్లు చేసినయెడల హరేశా—ఇట్టిఘోరకృత్యమును గన్నులారఁ జూచుటకంటె మరణించియును శత్రువారిఁబడుట మేలుగదా! హాతండ్రీ! అయ్యో నాతండ్రివలె గనఁబడుచున్నాఁడు.

హరేశ—రాజా! ఎక్కడ?

మార—నేను నొకమాఱు చూచినాడను. అతఁడు చక్కనిరాజు.

అమల—వీరపురుషుఁ డన నతఁడే. అతనివంటి మఱియెవ్వరును గానరారు.

హరేశ—రాజా! నే నాతని గడచినరాత్రిఁ జూచితి ననుకొంటిని.

అమల—ఎవరిని జూచితివి?

హరేశ—మీతండ్రియగుమహారాజును.

అమల—నాతండ్రియగురాజునా?

హరేశ—మీయద్భుతాశ్చర్యంబుల నించుక శమింపఁజేసి యీ యిరువురును సాక్షులుగా నేనుచెప్పునది సాకల్యముగఁ జిత్తగింపుఁడు.

అమల—దేవుఁడు నీకు మేలుసేయుఁగాక అది యేమో చెప్పుము.

హరేశ—ఈమారశీలపాలకులు ఇరువురు నర్ధరాత్రమునఁ గావలియుండఁగా రెండురాత్రులు వీరికిఁ గన్పించినది మీతండ్రిఁబోలినవిగ్రహము నఖశిఖపర్యంత మాయుధధారియై వారి కగపడి గంభీరగమనముతో నెమ్మదిగా వీరిపక్కనుండి నడచి

పోయెను. భయముచే వీరు బెదరిబెదరి చూచుచుండ నమ్మారు నట్లు దీర్ఘాకారముతో నడచిపోయినది. వీరు వెఱపుచేనిలువున నీరై నోటమాట రాక దానితోఁ బలుక నోడి దీనిని రహస్యముగ నాతోఁ దెలిపిరి. మూఁడవనాటిరాత్రి నేను కూడ వారితోఁ గావలి యుండ సరిగ వారుచెప్పినవేళకు అదే యాకారముతో వారుచెప్పిన దంతయు వాస్తవ మగునట్లు ఆయాకారము గోచర మయ్యెను. నేను మీతండ్రిగారిని బాగుగ నెఱుఁగుదును. ఆగ్రహ మచ్చముగ నాయనవలెనే యున్నది.

అమల—ఎక్కడ యిది?

మార—మేముకావలిగాచుసాఁపడిమీఁద.

అమల—మీరు దానితో మాటలాడలేదా?

హారేశ—రాజా నేను బలుకరించితిని గానియది మాటలాడలేదు. ఒకమాఱు మాత్రము మాటలాడ నుద్యుక్తమైనరీతిని దల యెత్తినట్లు తోఁచెనుగాని యప్పుడే వేకువ కోడి కూయుటచే నాధ్వని వినినతోడనే యది మాయమై పోయినది.

అమల—ఇది చాల యద్భుతముగా నున్నదే!

హారేశ—రాజశేఖరా! నాపప్రమాణముగాఁ జెప్పుచున్నాను. ఇది యంతయు నిశ్చయము. దీనిని మీకు నివేదించుట మాకు విధి యని యెంచి యిట్లు వచ్చితిమి.

అమల—ఔను నిశ్చయమే కాని నా కేమియుఁ దోఁచుట లేదు. ఈరేయి మీరు కావలియుందురా!

మార—
ప్రాంశు— } ఉందుము దేవా!

అమల—ఆయుధములు ధరించి వచ్చె నని కాదా మీరు చెప్పితిరి.

మార—
ప్రాంశు— } చిత్తము దేవా!

అమల—నఖశిఖపర్యంతము నా?

మార—
ప్రాంశు— } ఆ! ఆపాదమస్తమును.

అమల—అట్లయిన మొగము గనఁబడలేదా?

హారేశ—నాకుఁ గనఁబడినది. కిరీటము పై కెత్తఁబడియున్నది.

అమల—ఏమి? కోపముగా నున్నట్లు గనిపించెనా?

హ రేశ — ముఖము వైఖరి కోపముకంటె విషాదమును సూచించుచున్నది.

అమల — తెల్లఁబాఱియున్నదా? ఎఱ్ఱగా నున్నదా?

హ రేశ — లేదు మిగుల వెల్లనై యున్నది.

అమల — దృష్టి నీమీఁద నిల్పి చూచెనా?

హ రేశ — తిన్నఁగాఁ జూచినది.

అమల — నేను గూడ అక్కడ నున్నబాగుగా నుండునుసుమీ!

హ రేశ — నీ వాశ్చర్యపడిపోదువు.

అమల — కావచ్చుఁ నిజమే అది చాలసేపుండెనా?

హ రేశ — ఎడిఎడిగా నూ అంకెలు లెక్కపెట్టినంతసేపున్నది.

మార —
ప్రాంశు — } అంతకన్న నెక్కువసేపే యున్నది.

హ రేశ — నేను జూచినప్పుడు లేదు.

అమల — గడ్డము నెఱసి యుండెనా లేదూ?

హ రేశ — మునుపు నేనుచూచినట్లే వెండివలె నున్నది.

అమల — ఈరాత్రి నేనుగూడఁ గావలిమీఁదికి వచ్చెదను. అది మరలవచ్చునేమో!

హ రేశ — తప్పక వచ్చును.

అమల — మిత్రవరులారా!

గీ. అదియు నిజముగ నాయయ్య ♦ యాకృతిగనె
యుండినట్లైన వినుఁడు య ♦ ముందు వచ్చి
వలద టన్నను దానినిఁ ♦ బల్కరింతు
నిదియు వెల్లడిసేయకు ♦ డింకమీరు.

ఈరాత్రి జరుగుదానినిఁ గూడఁ జూచి యూరకుండవలయును గాని యెవ్వారికిని దెలియనీయరాదు. మీ మేలుమఱవను లెండు. పొండు. కావలిసావడిమీఁద రాత్రి పదునొకండుపండ్రెండుగంటలకు నడుమ మిమ్ములనుగలిసికొందును.

అందఱు — చిత్తము రాజకుమారా।

అమల — మీకు మేలుగలుగుగాక! పోయిరండు.

(హ రేశ ప్రాంశుకపర్ణాదులు నిష్క్రమింతురు.)

ఏమిది! అద్భుతముగనున్నది. దీనిసంగతి నంతను గనిపెట్టవలయును. ఏమిది!

చ. ఎదొ యొకమోస ముండవలె ♦ నెంచగ దండ్రి కృపాణపాణియై
వదిలము బాసి రేల దల ♦ వాకిటఁ దా నడయాడునంట! హా!
హృదయము తాళుమా యిఁక నో ♦ కించుకయంతట రేయి యయ్యెడుఙ్
బదపడి మోస మున్న నది ♦ పాికట మా నెవ రెంత దాచినన్.

పాపము బ్రిద్దలుగాక మానదు. చూచెదనుగాక. (నిష్క్రమించును)

## తృతీయరంగము.

—:o:—

బాణునిగృహమున నొకగది.

ప్రవేశము:— లాఘువుఁడు, సుశీల.

లాఘు— నాపరికరము లన్నియు నావ నెక్కినవి నేఁ బోయి వచ్చెదను. సోదరీ! వీలగునంతవఱ కుత్తరములును వ్రాయుచుండుదువా? లేక నిద్రపోవుచుండుదువా?

సుశీల— ఉత్తరములను వ్రాయకుండుదునా? అందులకు సందేహించుచున్నాఁడవా?

లాఘు— ను ఱేమియును లేదు గాని, అమలుని, వానియనురాగమును గేవల చిద్విలాసముగఁ బాటింపవలెను గాని, నిశ్చయ మని తలంపరాదుసుమీ.

గీ. విను వసంత మందు ♦ వికసించునవపుష్ప
సౌరభము వసంత ♦ సమయమున నె
గాని ఋతువుతోడ ♦ దానిసౌరభమును
మాయుమా నటంచు ♦ మదిఁ దలంపు.

సుశీల— అమలునియనురాగము నంతటిదేనా?

లాఘు— అంతకంటె నెక్కువగఁ దలంపకుము. చిన్నతనము వదలి పెద్దతనము వచ్చినకొలఁది స్వభావముకూడ మార్పు జెందును. సహజముగ వయసువచ్చినకొలఁది మనోబుద్ధులు వికాసము నొంది విశాలము లగును. ఇప్పటి కాతఁడు నీమీఁద నిర్మలమైన ప్రేమతో నుండనే వచ్చును కాని యతనియౌన్నత్యమును దలంచి నీవు వెనుకదీయవలసి యున్నది. అతనిమన సతనిస్వాధీనమున నుండనేఱదు. అతనిజన్మ మట్టిది. దాని కతఁడు బద్ధుఁడై యుండవలయు. సామాన్యు లందఱివలె నాతఁడు స్వతంత్రుఁడుగా నుండరాదు. రాజ్యముయొక్క యోగక్షేమము లన్నియు నాతని కృత్యములసుపట్టి యుండును. కాఁబట్టి తా నెవ్వరికిఁ బ్రభువై యుండెనో వా రందఱియును

మతిని బట్టి గాని యాతఁడే కార్యమును స్వయముగా నెఱవేర్ప నవుపడదు. నిన్ను ప్రేమించితి నని యాతఁడు చెప్పిన నది తాత్కాలిక మని మాత్రమే గ్రహింపవలయు దానికి బ్రజ లంగీకరింపనిచో నాతనివాగ్దానములు వ్యర్థము లగును బిమ్మట నట్టివిశ్వాసముతో నీవును నీహృదయమును వాని కర్పింతు వేని దానివలనఁ గలుగు నీపరువునష్టమును విచారించి చూచుకొనుము. సుశీలా! ఈవిషయమునఁ గడు జాగ్రత్తగా నుండవలెను. ఉన్మత్తమోహమును వెలిబుచ్చరాదు మోసమునకుఁ దొలఁగి సంచరింపవలయును. తమ వదనసౌందర్యమును బూర్ణముగ జంద్రునకుఁ గనఁబరచినను యువతులకుచితమైనలజ్జ కొఱవడును. పుణ్యాత్ములకుఁగూడ నపనింద గలుగకపోదు. యౌవనాంకురములకు యువవిషవాయువులవలని భయము మెండు. గాన మెలకువ గలిగి మసలు కొనుము. శంక క్షేమాపాదకము. యౌవనము దనకుఁదా వశముగానిది.

సుశీల—నీవు గరపినయీనీతిని సదా నాహృదయమునకుఁ గావలిగా నుంచుకొందును. కాని యన్నా!

తే. పరులకు నుపదేశ మొనరింపఁ ♦ బండితులుగ
నుందురందఱు సందియం ♦ బందు లేదు
స్వాచరణ మొనరింపగ ♦ సమయ మైన
మునులు గూడ నధీరులై ♦ పోవువారె.

అనెడువాక్యమును నీవు విస్మరింపకుమీ.

లాఘు—అమ్మాయీ! నీ కట్టిసంశయ మక్కఱలేదు—నేనువచ్చి చాలసేపైనది అదిగో తండ్రిగారిట్లు వచ్చుచున్నారు.

(బాణుఁడు ప్రవేశము.)

అధికస్య అధిక ఫలం. రెండవమాఱు మరల మీయాశీర్వచనపూర్వకముగ నాజ్ఞను దీసికొన నవకాశము గలిగినది.

బాణు—లాఘవా! ఇంకను నిక్కడనే యుంటివా? ఆయోధ్యా పద యోడ మీఁదికి గాలి సవ్యముగా నున్నది. నీకొఱకుఁ గనిపెట్టుకొని యున్నారు (అని తల మీద చేయి యుంచి) నీకుసకలశుభములు గలుగుఁగాత! నేను చెప్పబోవునీక్రిందియుపదేశములు నీమనమ్మున వ్రాసియుంచుకొనవలయును.

గీ. పలుకకుము మనసునఁగల ♦ తలఁపుఁ బైకి
చేయకుము విచారింపక ♦ చెద్ది మెద్ది

దలఁపఁగ మేటి యంచు మునుఁ దామగసేఁకుణుఁ డానతిచ్చె న
ప్పలుకులు విశ్వసింపఁ దగుఁ బంకజలోచన, యెల్లవారలున్. ౧౩౫

వ. మఱియు నొక్క విశేషంబు గల దే నొక్కనాఁ డాదిలక్ష్మి ననేక విధంబులఁ బ్రార్థించినం బ్రసన్నయై జగన్మోహనాకారంబునం బొడసూపి వరం బడుగు మనిన నేనప్పుడు నీ వీరూపంబున మానసపుత్రికవై నాకడ మెలంగు మని వేఁడి, యొడంబఱిచి, సృష్టిస్థితిలయకారిణియు, సచ్చిదానందస్వరూపిణియు నగునాపెకు లోపాముద్ర యను సార్థకనామంబు వెట్టి, నాయింటం బెట్టుకొంటి నంతఁ గొంతకాలంబునకుఁ గవేరుండు దేవేరితో నన్నుఁగుఱిచి పుత్రార్థియై తపంబు సేయుచుండ నే నీలోపాముద్రాసహితుండనై తదంతికంబున కరిఁగి, నీ కౌరసంబగు స్త్రీపురుషసంతతి లేదు. అయిన నొక్కవిధంబున స్త్రీసంతతి గలుగఁ జేయుదు నని మఱియును. ౧౩౬

చ. ధరణి నపత్యమందున బ్రధానము కన్యక యే! తలంప న
త్తరుణి కులత్రయంబును విధాయకియై తగ నుద్ధరించి, యే
నిరయము లెప్పుడుం గలుగనీక శుభం బొనఁగూర్చు దానితో
సరిపడుపుణ్య మిచ్చునది సద్వ్రత మెయ్యది లేదు సత్తమా. ౧౩౭

తే. తండ్రికులసంభవుల నేడుతరములకును
దల్లికులసంభవుల నేడుతరములకును
ధవునికులసంభవుల నేడుతరములకును
నువిద నిరయంబునుండి సముద్ధరించు. ౧౩౮

క. జగతీదేవ, యపుత్ర, స్యగతిర్నాస్తి యనువాక్య మది సంతతికే
యగుఁ గాని కొడుకుకుఁ బ్రత్యేకముగఁ గూఁతులకర్థమగునయని తలఁపకుమీ.

వ. అరుంధత్యాది మహాపతివ్రతలును, గంగాదిమహానదులును, లోకమాత్రాదిదేవులును, సర్వంసహాయు, మొదలగుసర్వంబును స్త్రీరూపంబు పురుషజన్మంబునకును స్త్రీకారణంబు కావున స్త్రీజన్మం బుత్త.

మోత్తమంబు, కన్యాదానంబు తక్కినదానంబులకన్న నధికఫలప్రదంబు. ఈయర్థంబు తేటపడనొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము

శార్దూలము కన్యాదానముచేసినకథ.

చ. గుణరత్నాకర చక్రవర్తి సగరాఖ్యుం డుర్వరాపాలుఁ డీ
షణరాహిత్యుఁడు పూర్వజన్మమున భీష్మంబైనకాలోన ని
ర్ఘృణవృత్తి న్విహరించి క్రోలుపులియై, కీర్తింపఁ గన్యాసమ
ర్పణముం జేసినకారణంబునఁ జుమీ! రంజిల్లె నాలాగునన్. ౧౪౧

చ. అనుఁడు గవేరుఁ డిట్లనియె నయ్య మహాద్భుత మిట్టిచిత్రము
ల్కని విని నే నెఱుంగఁ బరగం బులికిం బులి కాని యల్లుఁడై
మనుజుఁడు వచ్చెనా? వినెదమా? విన ముర్వర దానపాత్రుఁడై
మనుజుఁడె కాక యొండొకఁడు మాన్యుఁడు గల్గునె? చెప్పవే! దయన్ ౧౪౩

వ. అని పలుకుటయు వతండు వెండియు.

చ. అలరెడుమధ్యదేశమున నొౘగతుందిపురంబునందునన్
సలలితకీర్తిసాంద్రుఁడు, విశాలగుణుండు, సుధామనామభూ
స్థలపతి, తా సమానకులజన్ శుభలక్షణఁ బెండ్లియాఁడె య
ప్పొలఁతుకయందుఁ గాంచె నొకపుత్త్రిక నర్వదియేండ్లయీనునన్ ౧౪౪

వ. ఆసమయంబున. ౧౪౫

శా. జ్యోతిశ్శాస్త్రవిమల్, స్వపాశ్రితులు, శ్రేష్ఠుల్, సత్యసాముద్రికా
ఖ్యాతప్రజ్ఞులు, భూమిదేవవరు లుగ్రంబైనమూలార్క్షసం
జాతన్ రాజవరాత్మజాత విని తజ్జన్మర్క్షలగ్నాదులం
జేతస్స్ఫూర్తిఁ బరీక్ష చేసి నృపతిశ్రేష్ఠంబుతో నిం పఱన్. ౧౪౬

చ. వెఱవక మీసుతన్ గుఱిచి విన్నది చెప్పఁగ నిష్ఠు నోరు రా
దెఱిఁగినయర్థముం దెలుప కే మిటు లూరకయుంట పాఁడిగా
దెఱుకగలార్పై నపుడు నేలిక లల్గర, యల్గిరేని య
త్తఱిన యనుగ్రహింతురు గదా! ధరణీశ ధరణీంద్రచంద్రమా ౧౪౭

వ. అని తదనుజ్ఞ నడసి కార్తాంతికులు వెండియును. ౧౮౯

క. నరమంత్రిశక్తిఁ బరఁగెడు, నరవర నీతనయ దుష్టనక్షత్రమునన్
ధరపై జన్మించెను గ్రహ, పరిశాంతి యొనర్చినను శుభము పొసఁగదిలన్

ఉ. తల్లియుఁ దండ్రి యన్నలును దమ్ములు నక్కలు నత్తమామలుం
జెల్లెలు నెల్లచుట్టములుఁ జేలును జెట్టులుఁ బాఁడిపంటలుం
దెల్లముగా నశించు జగతీవర నీదుకుమారిజవ్వనం
బెల్ల నడంగుదాఁక భవదీయగృహంబున నుండెనేనియున్. ౧౯౦

తే. కాన దీనిని విడువు మీ కానలోన
నూరి వారికి నీకును నుర్వికెల్లఁ
గుశలమును గోరితేని నీకూర్మి విడిచి
యురగదష్టుఁడు తనవ్రేలు నఱకునట్లు. ౧౯౧

వ. అనిన విని వనరుచున్నయినునకుం డగ్గరి ప్రగ్గడ లిట్లనిరి. ౧౯౨

మ. నడుమధ్యం దులసీమహావనమున న్గంజాయిచెట్టట్లు పే
ర్పడ నింపౌమగఱాలపాఁతటు గణింపం గాజుఱా యట్లు మే
ల్మడుగుం జీరకు నల్లమచ్చగతి నిర్మాల్యమా నీదువం
గడమందుం జనియించెఁ గూఁతు రరయంగా సర్వముం బాడుగన్ ౧౯౩

తే. కన్నకనుపన్న మోహంబు కడకుఁ ద్రోచి
సకలజనులను రక్షింప సమ్మతంబ
యేని విషవల్లితో నెనయైన నీదు
కన్య నడవులపా ల్సేయఁ గడఁగు మిపుడు. ౧౯౪

చ. అవనిఁ గడిందిదుష్టుఁ డగునాతని నొక్కని దున్మి సర్వసా
ధువులకు సౌఖ్యసంపదలు తోడ్పడురీతినిఁ జేత పున్నియం
బవునొ ? సమస్తసాధువుల కాపద లిచ్చెడువానిఁ బ్రోచుటల్
చివరకుఁ బున్నియం బగునొ ? చిత్తమునం దలపోసి చూడుమా ౧౯౫

తే. కులము రక్షింప నొక్కని వలయు విడువఁ
గులము విడువంగఁ దగు గ్రామ మలరుకొఱకు
గ్రామము న్విడఁ దగు దేశరక్షకొఱకు
ననుచు భగవంతుఁ డగుమను వానతిచ్చె. ౧౩౬

తే. శిష్టపరిపాలనంబును దుష్టనిగ్ర
హము మహీపతులకు ధర్మమై కడంగుఁ
దుష్ట యగునీదుకన్యకఁ ద్రోచి వైవఁ,
బుణ్య మగుఁ గాని పాపంబు పొసఁగ దిచట. ౧౩౭

వ. అనిన మంత్రులమాటల కనుమతించి, పరమధార్మికుం డగునారాజచం ద్రుండు, కన్నుగవ నీరు నించుచు, నవరత్నకీలితంబగునొక్కసువర్ణ మంచంబునఁ గూతు నుంచి దుకూలంబులం గప్పి, యప్పుడసింహశా ర్దూలనాగాదిదుష్టసత్వభయంకరంబగునొక్కమహారణ్యంబున విడిచి రం డని కిరాతుల కాన వెట్టుటయు వారునుం జెప్పినచొప్పునం జేసి వచ్చి రనంతరంబ. ౧౩౮

క. అలకాలుటడవిఁ గోల్పులు
లలరుఁ లక్షలును గోటు లర్బుదములు నై
లలి మెలఁగెడువానికి బె
బ్బులియొక్కం డోడయుఁ డగుచుఁ బొగ డొందుఁ గడుఁ. ౧౩౯

క. సొబతుదారులు వ్యాఘ్రము,లాబాలవయస్థవృద్ధమనిశముఁ గొలువం గాఁబరఁగుచుండి యొకనాఁ, డాబెబ్బులి యిట్లు వలుకు నాత్మీయులకున్.

చ. మన మొకకొన్నిజంతువుల మాయము చేసి భుజించుచుండఁగా
మనలను గొన్నిజంతువులు మాయము చేసి భుజించుచుండుటల్
గనుఁగొనుచుంటిమే కద! జగంబున నాయువు శాశ్వతంబె పో!
తనుతతి యెంతలోనిది సుమా! శమనుం డదయుండు చూడఁగన్.

ఉ. కావున మీరు నానుడిప్రకారమున న్నడుచుండి యింక నే
జీవుల బాధపెట్టకుఁడీ చెట్టలనేనియుఁ జంపఁబోకుఁ డే
డ్దీవల నావలం జనకుఁ డీవనము న్విడనాఁడి, దాయ నే
నేఁగ నైన నాకడకు నేఁకటఁ దెత్తురుగాక నేర్పుమై. ౧౬౨

శార్దూల మడవిలో రాజకన్యం బెంచుట.

వ. అని యాజ్ఞాపించిన నాశార్దూలవారంబు నివారితఘోరకృత్యంబై సా
ధుమార్గంబునం బ్రవర్తించుచుండె. అంత నొక్కనాఁ డక్కాఱుకో
నం దిఱుగునాపులిబలగం బొక్కచక్కి నారాకన్నియం జూచి, చేకో
నిపోయి, తమరాజునకు నివేదించుటయు, నతం డనపత్యుండు గానఁ
గడుగారవంబున నక్కుమారి నక్కునం జేర్చికొని, ముద్దాడుచు నొ
ద్దనున్నతనముద్దియకుం జూపి యిట్లనియె. ౧౬౩

మ. కలికీ! ముద్దులమూటగట్టుజుమి! యిక్కన్యావతంసంబు భూ
తలనాథాత్మజ యంచుఁ దోఁచె నిటు లేతత్క్రూరదుర్గాటవి
న్నిలుపం గారణ మేమియో? కడుదయ న్వీక్షించి విశ్వేశ్వరుం
డలరించె న్మన కాత్మజాతఁ జనుఁబా లర్పించి పోషింపవే. ౧౬౪

వ. అనుడు వ్యాఘ్రియు నట్ల యగుంగాత మని తనచన్నుఁ గుడిపి పోషిం
చుచుండె. అంత నబ్బాలికాజనచూళికారత్నంబును శుక్లపక్షపాక
రునిచందంబున దినదినప్రవర్ధమానయై. ౧౬౫

సీ. చిడిముడినడకల చిన్నె లన్నియు నేర్చెఁ బోదిరాయంచలపొందువలన
జిలిబిలిపలుకుల తళుకు లన్నియు నేర్చెఁ బెనుచురాచిలుకలపిండువలన
వడ రెడుపాటల హనువు లన్నియు నేర్చెఁ బొదల నల్లాడుతుమ్మెదలవలన
జిటిచిటినటనల సిరు లన్నియును నేర్చెఁ దడికాఱునెమ్ములదళమువలన
నిట్టు లారాజకన్యక పుట్టి నేర్చె
నొక్కొ? పుట్టక నేర్చెనొక్కొ? యనంగ
నడవి మానుషధర్మము లన్ని నేర్చెఁ

బులుల పెంపు డయ్యును బూర్వపుణ్యమునను. ౧౬౬

చ. పులిచనుఁబాలు ద్రావుటను బొల్తుకయుం బులిరీతి మెల్లుచుం
బలము జవంబునుం గలిగి పర్వతముల్ నదులుర్ జరీలునం
జులకన దాఁటి సింగముల జుంజులుఁ జేకొని యీడ్చి పుచ్చు నే
న్గులకరము ల్కరంబులను గొం చొగి గిట్టునఁ ద్రిప్పి వై చెనుర్. ౧౬౭

క. ఇటు లతిమానుషచర్యల, దిటపడి క్రొల్పులుఁ గూడిదినదినముమహో
త్కటశౌర్యంబును జూఁపుచుఁ, బటుశక్తిం బరఁగుచుండె బాలికయడవిర్

తే. ఘనుఁడు పత్రిగుప్తుఁడగునధికారి యలతిఁ
బ్రీతునుఁ బరివృఢుఁ గెలిచి తద్వాసమైన
పదవి నాక్రమించె నన నాసుదతి దేహ
మునను బాల్యంబు జాఱి యౌవనము మీఱె. ౧౬౮

క. నవయౌవనంబుచేతను, సువిభక్తం బగుమృగాక్షిసుందర దేహం
బు విభాకరకరవికసిత, మవు వనరుహమట్లు తనరె నతికోమల మై. ౧౭౦

సీ. పాలితచమరీసువాలంబు వాలంబు రాజితశ్రీనిజపత్రిలు శ్రుతులు
సదమలశశిబింబసదనంబు వదనంబు చారుసుధారసస్రావి మోవి
వరశరచ్చంద్రికావాసంబు హాసంబు గాంగేయసూనవికాస నాస
సన్నుతశవపత్ర జైత్రముల్నేత్రముల్విదియచందురునితో నెదురునుదురు

తే. జలరుహ మనోహరాకరములు కరములు
స్వర్ణసరిదగ్రవీచికావళులు వళులు
పూతమందారమకరందముక్కు వాక్కు
పరమశంపాలతాభానువర్తి మూర్తి. ౧౭౧

ఉ. కం బగు కంధరంబు, కనకం బగుఁ జెన్నలరారుమేను, నా
కం బగు దేహమధ్య, మలికం బగు పెన్నెరు, లొప్పుచన్నకో
కం బగుఁ గుల్కుచన్నవ, శుకం బగు దియ్యనిపల్కు, చంద్రిపా
కం బగు నెమ్మొగంబు, ఫలకం బగు నెన్నుదు రవ్వధూటికిర్. ౧౭౨

ఉ. గిల్లినఁ బాలు గాఱు ననఁ గీర్తితమై యపరంజిచాయలఁ
 మొల్లము గ్రిమ్మరించుమెయిఁ బోలిచి పెట్టనిసొమ్ము జవ్వనం
 బల్లన నావరింప నపు డాహరిణేక్షణ మృజ్జగంబులం
 బల్లవపాణుల న్గెలువ వచ్చును నాఁ దగె సుందరాంగియై. ౧౭౩

వ. ఇట్లు ముప్పిరిగొను జవ్వనంబున నిప్పటిలున వ్వని తారత్న౦బు మదన దేవతా మోహనమంత్రశక్తి యనఁ జూపఱు మనంబు జూఱలాఁడుచుండె. అయ్యవసరంబున సింహళదేశాధినేత పుష్యకేతుం డనువాఁడు చతురంగబలోపేతుండై, మృగయార్థ మడవి కరుదెంచి, ఢక్కాహుడుక్కాదివాదిత్రంబుల వనంబుఁ దోలించిన నక్కోలాహలంబున కోహటించి, యచటి శుక,పిక,బక,బలాక, కేకి,కోక,కాక,ఘూక,కంక,గృధ్ర, కారండవ, కపోత, ప్రముఖనానావిహంగమంబు లెలుంగు నిచ్చ౦గుం గకావికలై నాకంబున కెగురం జొచ్చె. గజ, గవయ, గండ, భేరుండ, సింహ, శార్దూల, శరభ, సాళ్వ, వరాహ, వాహ, రాసభ, కాసరాదిమృగవారంబులు నాలుగుపులు నింగి ముట్టఁ జెట్టాకఁడుగఁ జెల్లచెదురై యూడనిం బాడఁజొచ్చె. అపు డమ్మహాసంకులంబు విని, యిది యేమిరా ? యని యదరిపడి, శార్దూలంబు నిజపరివారంబుతో రాజపరివారంబుకడ కేగుదెంచుటయుం గని మూఁకలు చీఁకాకుపడి, భయసంభ్రమంబుల నివ్వెరఁ జేష్టలం దక్కి నిలిచి చూచుచుండె. అపుడు రాజు మృగరాజవిరాజమానయగు నారాజముఖి నరసి, మోహించి, యిది యెవతె ? యని కొంతదనుకఁ దర్కించి, వెనుకఁ దనమనస్సంక్రమణంబునం బట్టి రాజకన్యకఁగా సిద్ధాంతీకరించి, తన సేనం బురికొల్పి, యీయల్పమృగంబులం జంపి యాచంపకగంధిం గొనిరం డనుడు మృగయులు మృగంబులఁ గవియ నవియుఁ గబళింప నున్న నివారించి పరేంగితజ్ఞాననిపుణుఁడును, సర్వభాషాకుశలుండు నగుమృగరాజు నిజహస్తం బెత్తి మనుష్యవాక్యంబుల మనుష్యేశ్వరున కిట్లనియె. ౧౭౪

## మృగరాజు రాజునకు రాజనీతి చెప్పుట.

గీ. బుద్ధిబలమున నెల్లరుఁ బొసరవలయు
నందుఁ బృథివీపతుల కవశ్యంబు మఱియు
రాజధర్మంబు గహనంబు రాజచంద్ర
యెఱుఁగఁ జెప్పెద విను మది హితవు గదుర. ౧౨౫

సీ. ఇంద్రియబంధంబు నిష్టధీసచివవాక్యప్రవర్తనమును విప్రహితము
పురదుర్గరక్షణంబును బ్రజారామాదిపాలంబును మహీపాలజయము
కాలోచితవ్యయ మాలమునం దిచ్ఛ మతరక్షణంబును మనుజహితము
నశ్వేభయానంబు నస్త్రశస్త్రకలాపపరిచయంబును గవివరులమైత్రి
మఱియు నవరోధజనరక్ష మంత్రిగుప్తి
కొడుకులకునేని స్వాతంత్ర్యమిడకయుంట
నెఱిఁగికొన రాజధర్మంబు లివియనుమ్మి
వీనిఁ దవిలినరా జభివృద్ధిఁ జెందు. ౧౨౬

వ. ఈచెప్పినధర్మంబులకు వైపరీత్యంబుగఁ బ్రవర్తించుచు బ్రాహ్మణా
వజ్ఞతయు, బలవద్వైరంబును, దుర్మంత్రిసంగతియు, అలభ్యార్థాభి
లాషయు, భూతహింసయు, ద్యూతచౌర్యమద్యంబులును, వేశ్యాగ
మనంబును, వేటయు నెవ్వండు సేయు నవ్వాఁడునిజరాజ్యపదభ్రష్టుం ౧౨౭
డగు నని వెండియు.

తే. మృగయశాస్త్రాంతరంబులఁ దగును బుణ్య
మనుచుఁ జెప్పుచునది నెమ్మి నరసి చూడ
శిష్టజనరక్షకొఱకును దుష్టశిక్ష
కొఱకుఁ గాని చేతనహింసకొఱకుఁ గాదు. ౧౨౮

వ. అని మఱియును. ౧౨౯

ఉ. నాకులమందునం బొడమి నాకులకే నవిజేయమై దృఢా
నాకులశక్తియై నలరునాకులగోత్రజులన్ మృగేంద్రులన్

నాకులభక్తితో నెపుడు నాకులసన్నుతి నొప్పువాని నా
నా? కడముట్టఁ ద్రుంపఁదగునా? నృపధర్మము లేద? నీ కిటుల్. ౧౯౦

చ. నరవర యిట్టి క్రొల్లపులు నానుడి నొదలఁ దాల్చి యేనహం
తరమున కేగ కిం దఱఁగి దాయలజోలికి నేఁ బోక నే
చోరగుననో క్షుధం గెడపుచు న్మృగవృత్తి వసించుచుండు నె
త్తఱి నపకారమున్ నయిచి తాల్చెను సైగణ చెల్లియుండియున్.

చ. వెలసి మదాజ్ఞ యెప్పుడును వీనిని వీనబలంబు నంద్రియుం
జెలియలికట్టువోలె నిలఁజేసెనుఁగాని రవంత నన్న యీఁ
జెలఁగి త్వదీయసేనల నశింపఁగఁజేయుట కిన్ని యేల యొ
క్కలఁతియ చాలు శస్త్రములు నస్త్రములుం గణియింప దింతయున్

శా. నామాటల్ వినకుంటివేని ధరణీనాథా భవత్సేన యీ
భూమిం గాలిక కేగు నెచ్చటికొ? నీభూరాజ్యముం జెల్లెనున్
నీమార్గం బరయంగ నొందుగతిగా నేనెంచితిం గాన నిం
క్రీమై యుద్ధము మాని నన్ను శరణం బేతె మొక్కంగ లగ్గగున్. ౧౯౩

చ. నరవర నీకుఁ గానలసినా? యిది నానుత దాన మిచ్చెదన్
దురమునఁ గెల్చి బల్మిమెయిఁ దోకొనిపోదు మనంగరాద యీ
తరుణియ చాలు నీబలము దర్పము నాఁగఁగ దుర్మహాత్ర్తమం
దరయ జపించె నంచు వసుధాధిపుఁ డిచ్చిన నేను బొంచితిన్. ౧౯౪

వ. అనిన నత్యంతకుతూహలాయత్తచిత్తుండై పుష్పకేతుండు పులికి
నమస్కరించి యిట్లనియె.

శా. దూరాలోచనశీల, కేవలముశార్దూలంబునా నిన్ను నే
నేరీతి న్మది నమ్మువాఁడ హరివో? యిందుండవో? బ్రహ్మవో?
కారుణ్యంబున నన్నుఁ బ్రోచుపనికై కన్పట్టురుద్రుండవో?
యేవో? తెల్పు మనంగఁ గ్రోలుపులి దా నిట్లంచుఁ దెల్పెన్ గృపన్.

శార్దూలంబు తనపూర్వవృత్తాంతము చెప్పుట.

మ. హరిఁగా నింద్రుఁడఁగాను జంద్రుఁడనుగా నస్మత్పురావృత్తముల్
ధరణీంద్రోత్తమ చెప్పెద న్వినుము గంధర్వుండ నే నొక్కఁడన్
హరపూజాపరతంత్రమానసుఁడ నొక్క ప్డల్ల రేవానదీ
వరతీరంబున నేఁ దపంబొనరుప న్వర్తించితిన్ భక్తిమై. ౧౮౭

తే. నిత్యమును నేను వేకువ నిద్ర లేచి
నిత్యకృత్యంబులను దీర్చి నియమవృత్తి
తోడ రేవానదీతీర్థమాడి భక్తి
నరఁగ సంధ్యాద్యనుష్ఠానసమితి దీర్చి. ౧౮౮

తే. అచట నొకచోట బద్ధపద్మాసనుండ
నయ్యు నిష్ఠాగరిష్ఠుండ నగుచుఁ గడిమి
నిందిరియంబుల నరికట్టి యెంతయేని
దనుకఁ బంచాక్షరి జపింతు ధరణినాథ. ౧౮౯

వ. ఇట్లుహరహంబు నియమవ్రతంబునఁ బ్రవర్తింపుచు నొక్కనాఁడు సుస్వరంబున శివగీతంబులు పాడుచుంటి నయ్యవసరంబున.

మ. తళుకుంబంగరుడాలుడీలిడెడుమేల్దైవారునెమ్మేనునన్
గులుకుంగుబ్బలు వాలుగన్నులును విన్నుంబోలులేఁగౌను సం
దెడుబాల్వెండ్రుక లిందుబింబముపన న్నిందించు నెమ్మోమునుం
గలనారీమణి యొర్తు వచ్చెను బుతుస్నానార్థమై యాడకున్. ౧౯౧

ఉ. వచ్చి జలంబు లాడి యలబాపననాతుక లేఁతప్రాయపు
న్మచ్చుటగాన నేనుడుపుమూర్ఛనలం దగురాగమాలికన్
ముచ్చిలి తెచ్చి గాలి చెవిఁ బోసిన సోలి మనోజఖిన్నయై
చెచ్చెర వచ్చె నాకడకుఁ జిన్నెలు వన్నెలు కొన్ని చూపుచున్. ౧౯౨

ఉ. మత్తిలి నాతిరాగరసమగ్నుఁడనై తగునన్నుఁ జూఁచి పే
రుత్తిసలజ్జ నిల్వక పయిం బడి బిగ్గరఁ గౌఁగిలించుచో

నత్తఱి రెండుమూఁడుపరు లాఁగుము కూడదు కూడ దన్న నన్
జిత్రజుబారి కప్పనముఁ జేసి రమించె వివస్త్రయై నృపా. ౧౬౩

వ. అట్టియెడ దానిమగఁ డరుగుదెంచి, భోగులక్రియ నేకీభూతులమై భోగక్రియలం దేలుమ మ్మిర్వురం గాంచి, కోపించి, నన్ను శార్దూలంబవు కమ్మని శపించి, యమ్మగువ కిట్లనియె. ౧౬౪

మ. కులటా, నన్నిటు కన్నొఱంగి యొరుతోఁ గూటంబు వాటించి స
త్కులధర్మం బెడలింతు గాన శునివై కోలంబవై పిల్లివై
మలభుక్కీటమవై పిశాచమవునై మాతంగివై వేశ్యవై
కలకాలంబుగ నేఁడు బాములును బోకా ల్మంచుఁ దిట్టెన్ గ్రుధన్.

వ. నే నపు డతనియడుగులం బడి నిర్దోషుండ నగసి రక్షింపు మని ప్రార్థించిన ననుగ్రహించి నీవు వ్యాఘ్రింబ వయ్యును గన్యాదానప్రభావంబునం జేసి, పురుషవ్యాఘ్రింబవై బ్రకాశింపఁగల వని శాపమోక్షంబు వలికి యెటయేనియుం బోయె. దానం జేసి నాకిట్టిరూపంబు ప్రాప్తం బయ్యెఁ గాని శివపూజాప్రభావంబున జాతిస్మృతి మాత్రంబు చెడ దయ్యె. ఇది నాశాపమోక్షకాలంబు. ఇపుడ నీ కిక్కన్నియ నొసంగెద నని విధిదృష్టవిధానంబునఁ గన్యాదానంబు చేసి గరితలకుం గఱపఁ దగుబుద్ధులు వేనవే లెన్నియేఁ గల వని యన్నియునుం గూతునకుం గఱపి, జామాతతోఁ నంపిపుచ్చుటయు నతండును సపరివారుండై పురం బరిగి సుఖం బుండె ననంతరంబ. ౧౬౬

చ. పులియును దేహముం దొఱఁగి, పొల్పగుప్రక్తన దేహ మంది, ని
శ్చలముగ స్వర్గ మేగి యట సౌఖ్యములం దులనూఁగుచుండియున్
సలిపినకన్నె నీఁగికతన న్సగరుండను చక్రవర్తియై
యిల జనియించి తొంటిస్మృతి నీగక భూతల మెల్లనేలుచున్. ౧౬౭

క. అతఁ డపు డఱువది వేగుర, సుతలఁ బ్రసాదింపుమనుచు శుద్ధాత్ముండై
శితికంఠుఁ గుఱిచి యొక్కపు, డతులితముగఁ దపము సేసె నాసమయమునన్

వ. ఇంద్రాదిదేవత లెల్లరు దానా ర్ణులగుకన్య లఱువదివేవు రీతనికి లభి యించిన మనకు మనికిపట్టుల నుండం బట్టదని గణపతి నాహ్వానంబు గావించి వానితో ని ట్లనిరి. ౧౯౯

శా. సప్తద్వీప సముద్రముద్రిత ధరాచక్రంబు సర్వంబు సం
ప్రాప్తం బయ్యెఁ దలంప నీతనికిఁ గన్యాదాన మర్పించుటన్
దృప్తుండై శివుఁ డిన్ని నేలసుతలం బృథ్వీవరుం జేర్ప మ
ద్వ్యాప్తం బీసురలోక మాతనిద చేతోవీధి నూహింపుమా. ౨౦౦

వ. దేవా, నీ వెట్లకే సతీనివదనాంతఃప్రవిష్టుండవై పుత్త్రికలనుమూరు పుత్త్రిక లనుమనిన నతం డట్లకాక యని తదను మతంబునం బ్రిన రిల్లె. అంత నీశ్వరుండు సగరునకుం బొడసూపి వరంబు వేడు మనిన నఱు వదివేలపుత్త్రికుల నిడు మనుడు నట్ల యిచ్చితి నని శివుం డంతర్ధా నంబు నొందె. తత్ప్రసాదంబున సగరుండు షష్టిసహస్రసంఖ్యాకులగు పుత్త్రులం బడసె నని చెప్పి వెండియును. ౨౦౧

చ. మనమున నాటుకొల్పితె! కుమారిమహత్వ మ దింత యొప్ప ని
వ్వనరుహగంధి నాసుత కృపామతి నీసుతగా నొసంగెదం
గొను మన నక్కవేరుఁడును గోరిక లీరిక లెత్త నాదిల
క్ష్మిని గ్రహియించినాఁ డదసుమీ! యిది జహ్నుసుతావతంసమా.

బ్రహ్మాదులు. కావేరికి వరంబు లిచ్చుట.

వ. మందాకినీ, అపు డీలోపాముద్ర తన్ను మానవిం జేసితి నని వగవ నేనును తల్లీ, మామూర్తిత్రయం బెపుడు నిన్నాశ్రయించి యుండు. నీవు లక్ష్మీలోపాముద్రాఖ్యల రెండుస్త్రీరూపంబులును గావేరీకపిలా ఖ్యల రెండునదీరూపంబులును బొందఁగలవు. అందుఁ గావేరీనది యందు సాగరసంగమంబుదనుక నుభయతీరంబుల నగస్త్యుండు శివ లింగంబులఁ బ్రతిష్ఠించు. నీతీరంబుల నున్నపశుపక్ష్యాదులకును మోక్షంబు సిద్ధించు. నీకడం గోటానఁగోటులు తీర్థంబులు క్షేత్రం

బులు నొప్పుచుండు. అందు బ్రహ్మగిరియుఁ, బినాకివాసంబును, బ్రహ్మకుండంబును, భగండాశ్రమంబును, సప్తర్షితీర్థంబును, గనకాసంగమంబును, వహ్నిపుష్కరిణియు, సూర్యపుష్కరిణియు, లక్ష్మణాసంగమంబును, హేమవతీసంగమంబును, శంఖతీర్థంబును, వసిష్ఠాశ్రమంబును, బశ్చిమవాహినియుఁ, గపిలాసంగమంబును, జంద్రపుష్కరిణియు, సింధుసంగమంబు, వరుణీపదున్నైదునుం బ్రధానంబులు.

తే. మరణమునఁ గాశి ముక్తికి మాత్ర మగును
జెలఁగి నీక్షేత్రముల సేవ చేసె నేని
వాని కగుముక్తియును భుక్తి గాన నీదు
క్షేత్రములు పెద్దకాశికాక్షేత్రమునకు. ౨౦౪

తే. తల్లి, కావేరి, నీజల మల్లనల్లఁ
దాఁకి వచ్చినవాయువు దాఁకెనేని
సకలజనులకు మోక్షంబు సంభవించు
నవ్విషయవాసు లెంతపుణ్యాత్ములొక్కొ! ౨౦౫

వ. అపుడు విష్ణుండు కావేరి కిట్లనియె. దేవి, నీవు నాదేవేరివగు నాది లక్ష్మివి నేను నీయాశ్లేషణసుఖం బభిలషించి శ్రీరంగంబున శేషశాయినై యుండెద. నీవును గుంభసంభవుననుమతంబునఁ గావేరియును నదివై నీలశైలంబున మదూర్పుండగు కపిలునిచేఁ బ్రార్థింపంబడి కపిలయను పేరునుం బొందఁగలవు. అని దేవతలం జూఁచి యిట్లనియె.

చ. నదులకునెల్ల మేటి యయి సల్వగు గంగయు నీకవేరజా
నదికిఁ గొఅంత మానసుచు నానుడి యిక్కడ వేఱ కూర్పఁగా
నద నగునా? సమస్తమును నారయ మీాక యొడందఁ దోఁచు ని
య్యది కదుభుక్తిముక్తులు సమర్పణచేసెడు సేవకాళికిన్. ౨౦౬

తే. ఎఱుఁగ కంటిన వహ్ని యె ట్లెఱియఁజేయు
నట్లు కావేరియును జను లాత్మలందు

నెఱుఁగ కాడినఁ బాపౌఘ మెటియఁ జేయు
నిది యథార్థ మటంచు మీ కెఱిఁగికొనుడి. ౨౦౮

చ. తరణి తులాగతుం డయి ముదంపడు నన్నెలనాళులు, నమ్మరుల్
సురలును, సర్వతీర్థములు, శూలియు, బ్రహ్మయు, నేను, వృశ్చికం
బరయఁగ వచ్చుదాఁక ముదితాత్ముల మయ్యుఁ గవేరజానదీ
వరతటమందు నిల్తుము ధ్రువంబుగ నఘ్న, ఫలంబు పెంపగుక్.

తే. భూమిఁ గావేర్యరణి సంప్రభూత పుణ్య
సారవహ్ని తులామాస మారుతంబు
వలనఁ బ్రేఁచి నిట్టపర్వతమువంటి
పాపతూలంబు దహియించు నేఁపు మీఱి. ౨౧౦

తే. భానుఁ డల్ల తులాగతుండైన యపుడు
గంగ, తనతల్లి, కావేరి, రంగశాయి
తండ్రి, యని భక్తిఁదలఁచుచుఁ దరలి వచ్చి
నెలయు నన్నది నివసించి తొలఁగి పోవు. ౨౧౧

సీ. శ్రీదేవి పరమేష్ఠి కాదిఁ బ్రత్యక్షమై మెలఁగు రేవత్యష్టమీదినమున
నదిరూపమును బొంది నల్వగు చైత్రమాసాదిగతచతుర్దశీదినమున
నంబుధితో సంగమం బొందు వైశాఖశుక్లతృతీయాఖ్య శుభదినమున
సహ్యశైలముఁ జేరి చనునల్ల పుష్యమాసమునందుఁ బుష్యనక్షత్రమందు

తే. మఱియుఁ బుష్యార్కయోగ, జన్మర్క్ష, గ్రహణ,
పాత, సంక్రమ, ణాదిత్యవార, పూర్ణి
మా, దినత్రియ, దర్శ, యుగాది ముఖ్య
పుణ్యతిథులందుఁ గావేరి పుణ్య మిచ్చు. ౨౧౨

చ. తనరుకవేరజానది ముదంబున నన్నము పెట్టి విప్రనిం
దనియఁగఁ జేసినంత వసుధాతల మెల్లఁ గడంగి దాన మి

చ్చినఫల మబ్బి వాఁడు నివసించు వికుంఠమునందుఁ గల్పముల్
చనియెడునంతదాఁక నని శ్లాసతి మున్ను వచించె ధర్మజుఁ.

క. కాఁవున గంగాదులలోఁ, గావేరియ మేటి యనుచుఁగ్రతు భుజులెల్లన్
భావించి సేవసేయం, గావలయును భక్తి సర్వకాలములందున్.

వ. అని నారాయణుం డానతిచ్చెఁ గావునఁ గావేరి సర్వోత్కృష్ట యనిన నెల్లరు నన్నదిం బ్రశంసించిరి. గంగయుఁ దనగర్వంబు సర్వంబునుం దిగఁద్రావి మాతృభావంబునం గావేరితో సఖ్యంబు వాటించి యథాగతకృతగమన యయ్యె. అదిగావునఁ గాత్యాయనీ, నీ విందు సందియంపడఁ బనిలేదని పరమేశ్వరుం డానతిచ్చె నని చెప్పిన విని సంతసించి నైమిశారణ్యవాసు లవ్వలికథావృత్తాంతం బెట్టిదని సూతు నడుగుటయును. ౨౧౪

ఆ శ్వా సాం త ము.

సుగంధి. వేడికోలు రాకమున్న వేనవేలుసొమ్ములుం,
గూడునర్థికోటి కిచ్చి కోర్కెఁదీర్చునాత మే
లాడువాఁడు కృష్ణరాజునాత్మజుఁ గుణాఢ్యు నా,
యోడరేవుసుబ్బరాయు నోము నోమహోమహో. ౨౧౯

మాలిని. వెలుగుటొడలిప్రోడా, వేల్పుమన్నీలఱేఁడా,
నిలుకడగలవాఁడా, నింగిపై నాటకాఁడా,
తలఁగనివగకాఁడా, తల్పరానుండువాఁడా,
తులువలగమిసూడా, తోరపున్నేర్పుకాఁడా. ౨౧౭

గద్యము. ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్ర, వేంకటయజ్వాగ్రపుత్ర, సమారాధితవిబుధరాజ, శ్రీపాద కృష్ణమూర్తి కవిరాజ ప్రణీతం బైన కావేరీచరిత్రంబను పురాణ రత్నంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీ

# కావేరీచరిత్రము.

## ద్వితీయాశ్వాసము.

క. శ్రీసుబ్బారాయాహ్వయ, ధీసచివవరావనైకదీక్షాశరణా
భాసురకరణా వేద,వ్యాసాదిమహామునీంద్రవందితచరణా. 1

వ. అవధరింపు మక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లక్కవే
రుండు లోపాముద్రం గొనినవెనుక జరిగినవృత్తాంతంబు చెప్పుమనినఁ
బార్వతికిం బరమేశ్వరుం డిట్లనియె. 2

చ. వనిత, కవేరుఁ డత్తఱిని వారిజసంభవదత్తయైనయ
త్తనయను దోడఁ బెట్టుకొని తారి నిజాశ్రమభూమిఁ జేరి స
ద్వినయవివేకసంపదలఁ దేటి, కుతూహల మొప్పఁ జేయునా
మెను వరలక్ష్మి యంచు నిటు మిక్కిలిగా వినుతించె భక్తితోన్. 3

కవిరాజవిరాజితము.

జయజయ! దేవి, సమస్తజగజ్జనసంతతపాలనలోలమతీ
జయజయ! దేవి, నిరస్తమహామునిసంచితఘోరతరాఘచయే
జయజయ! దేవి, శచీపతిమానససారసనిత్యనివాసరతే
జయజయ! దేవి, కుశేశయసంభవసమ్మతకృత్పరమార్థనుతే. 4
జయజయ! దేవి, జనార్దనకల్పితసద్గుణశక్తిసమాకలితే
జయజయ! దేవి, మహేశ్వరవిగ్రహసాధుమిళద్వరసంహననే
జయజయ! దేవి, వశీకృతపర్వతశాసనముఖ్యసుపర్వచయే
జయ జయ! దేవి, దయాంకురు సంతతసర్వజగజ్జన సాధుమతే. 5

విను ననుగూర్చి గాధిసుతు ♦ విత్తము దీర్చునెపంబు జేయనే
మనగల దింక నీకు బలు ♦ వాపద జెందెగదా తలోదరీ.

ఉ. ఏమనవచ్చు మున్ను ధర ♦ యేలినరాజులదేవు లెల్ల స
త్కామవినోదవైభవను ♦ ఖపరిదులై వసియింప నిన్ను బల్
బాముల గప్పి కారడవి ♦ పాలున ద్రిప్పి కృశఘ్నుబుద్ధిచే
నీమముఁ దప్పి యమ్ముకొన ♦ నేరుపుగల్గె లతాంగి నేటికిన్.

తే. నేడు నీవంటికులకాంత ♦ తోడికలిమి
చెలిమి కోర్వక యెడబాయఁ ♦ జేసినట్టి
వాఁడెపో పాపజాతి దై ♦ వంబు కెన్న
దలఁప నిటువంటియును రంటి ♦ దాకకున్నె.

మత్తకోకిల. అక్కటా వెరంగుమాట ♦ యాలకించినంతటన్
లక్కయై కరంగదో త ♦ లంప నామనంబు నీ
తోక్కటంబుతోడ గుండె ♦ నూల దేమి లోహమో
ముక్క దించు కైన వజ్ర ♦ శూలమో తలంపఁగన్.

సీ. వనజాక్షి నినుగూడి ♦ వర్తించుపటుఘోర వనములు శృంగార ♦ వనము లయ్యె
నతివ నీతోడఁగా ♦ రాకులానిశయ్య తగు హంసతూలికా ♦ తల్ప మయ్యెఁ
గలికి నీ విడినట్టి ♦ కందమూలఫలాదు లతులితవివిధాన్న ♦ గతి వహించెఁ
దరుణి నీతోఁ జొచ్చు ♦ గిరిగహ్వరంబులు సలలితమణిచంద్ర ♦ శాల లయ్యెఁ

తే. ప్రబలమృగపక్షిసంజాత ♦ భయదరవము
మగువ నినుజూడ హితగాన ♦ మహిమ దెల్పె
లలన నేటికి సామ్రాజ్య ♦ లక్ష్మి దొలఁగె
ననుచు మది దోఁచుచున్నది ♦ విను లతాంగి.

వ. అని యివ్విధంబున తనజవ్వనిం గని నెవ్వగ నివ్వటిల్లుచున్న యవ్వసుంధరావల్లభు మొగంబు జూచి నిబిడసక్రోధఘూర్ణాయమానమానసుం డగుచుఁ దత్తఱంబున నక్షత్రకుం డిట్లనియె.

ఆ. మగువఁ బాయలేక ♦ మాటలచేఁ బ్రొద్దు
జరుప నేటి కిట్లు ♦ మరుగుచున్న

మఱియు ఋణము దీఱ ♦ వెఱ వేమి యున్నను
విన ఘటింపు మాకు ♦ జనవరేణ్య.

చ. అనయము వెంటవెంట నడి ♦ యాసలు జూపుచు నేట రేపటన్
వినుతలఁ బూని తెచ్చి యొక ♦ వీసముఁ జిక్కఁగనీక తీర్చెదన్
మనను గలంగ నేటి కని ♦ మాటల పందిలిఁ గప్పుచుండఁగా
ననుమతి నుంటిగాక యటు ♦ లైన నినుం గడుపంగనిత్తునే.

ఆ. నేటితోడఁ దెలసె ♦ నీదువివేకంబు
చనక యూరకుండు ♦ టనుచితంబు
విను మటంచు లేచి ♦ తనకేల ధరణీశు
కరముఁ బట్టి తివియఁ ♦ గడఁగునపుడు.

మ. జననాథోత్తముఁ డంతలోన మదిలో ♦ శంకించి కించిత్ప్రియో
జనమం దీపటుధూర్తుచేత పరివా ♦ సక్రోధదుర్వాక్యముల్
విన నిం కేటికి నేటి కీవినుతసా ♦ ధ్వీం గాశికావీథిలో
ననువందం దగ విక్రయింతు నని దై ♦ న్యస్వాంతుఁడై పోవఁగన్.

సీ. మగతుమ్మెదలదండు ♦ సొగసైనసిగవాని, మొలకనవ్వులుఁగుల్కు ♦ మోమువానిఁ
దెలిదమ్మిరేకులఁ ♦ దెగడుకన్నులవాని, మురిపెంపునునుగెంపు ♦ మోవివాని
నడిదంపుపిడిబాగు ♦ హత్తుకుత్తుకవానిఁ, బాయనినిడుకేలు ♦ దోయివానిఁ
బసిడినెత్తపుబిళ్ళ ♦ పసరొమ్ముగలవాని, నుడివోనిసింగంపు ♦ నడుమువానిఁ

తే. దెలివిగలవాని వలరాజు ♦ తీరువానిఁ
దొగలపగఁ జేని మొగ మెన్న ♦ దగినవానిఁ
జూచి తలయూచి వెఱగంది ♦ సోలి రందుఁ
బొలుపుమీఱంగ నవ్వీటి ♦ బోటు లపుడు.

వ. మఱియును.

చ. హరిహరపద్మసంభవప ♦ దానవవాసవకిన్నరేశభా
స్కరశశిమీనకేతనవ ♦ సంతజయంతులకాంతితోడుతన్
సరి యనవచ్చుఁగాని విల ♦ సత్పరిధానసమగ్రసాధనో
త్కరములు లేమిఁ జేయ నవు ♦ గాదని సందియ మాత్మఁ జెందినన్.

ఆ. మగువలార ! యింత ♦ తగ వేల విచారింప
నవనిఁ బోఁడిఁ బుట్టు ♦ నట్టిసార్వ
భౌముచిహ్న లెన్న ♦ బడుచున్న విధికాళ
తరుణిఁ జూడరమ్మ ♦ కలవుతీర.

సీ. అపరంజిముద్దుట ♦ ద్దపుఁగొమ్మ నెమ్మోము, జాతినీలపుతాల ♦ సరులు కురులు
పటుదివ్యశిఖండ ♦ పటలంబు నిటలంబు, కలికిబేడిసదోయి ♦ కన్నుదోయి
కొదమతేళ్ళనుసిగ్గు ♦ గొనదావుఁ గనుచూపు, తీరైనమురువింటి ♦ తెరలుబొమలు
లాలితచంపకో ♦ ల్లాసంబు నాసంబు, తరళమౌక్తికపంక్తి ♦ దంతకాంతి

తే. పచ్చిపగడంపువగగుంపు ♦ భామమోవి
చెదరిపోవంగఁజీఁకటిఁ ♦ జివ్వనవ్వు
కంతుశంఖంబుకంటె వెం ♦ గళము గళము
విక్రయించెదఁ గొనరయ్య ♦ వేగ వచ్చి.

క. కులసతినమ్మెడువేదురు
గలఁడే యని పరిహాసింపఁ ♦ గా వలవదు నా
పలుకులు విని నను గృపతో
వెలయఁగ రక్షింపగయ్య ♦ వేఁడెద మిమ్మున్.

వ. అని యత్యంతధైర్యంబున కులాంగనావిక్రయంబుఁ గావించుచు నా చక్రవర్తిం గనుఁగొని పౌరజనానీకంబులు శోకాతిరేకంబున.

చ. అకట ! వెడంగుగాఁడె తగ ♦ వారయ నీనరనాయకుండు కా
శికుకపటంపులాగురులఁ ♦ జిక్కి యొకింత యెఱుంగలేక క
ల్పకనిభదానవిస్ఫురణఁ ♦ బాయక సర్వమహీతలంబు నూ
రక నొసగంగ నేటికి వి ♦ రక్తి జనింపగ వేగిరింపుచున్.

క. అదియును గాక కులాంగన
నుదతీరత్నంబు నమ్మఁ ♦ జూపుచు నున్నాఁ
డిది యతనిఋణంబునకై
వెదకిన ధరలోన నిట్టి ♦ వేదురు గలఁడే.

తే. కొంతమాత్రిపుటేవిగా ♦ కింతలేసి
దళముదప్పినయావు లీఁ ♦ దగునె యట్టు

లిచ్చి మతి గోలుకొనలేక ♦ యేపు దరిగి
పోవఁ దగదరె జనులు దు ♦ ర్బుద్ధి యనుచు.

క. దారాసుతయుక్తముగా
సారంబంతయును విడచి ♦ చరియించుమహో
వైరాగ్యనిధియొ యీతను
ధారుణుఁడు ధరణియెల్లఁ ♦ దపసికి నొసఁగెన్.

ఉ. ఇంకొకనాటి మేలునకు ♦ నిప్పటిసౌఖ్యముఁ బాసి యెంతయుం
బొంకముఁ దూలి యుండుబలు ♦ బుద్ధియొకో పరికించిచూచినన్
శంకయొకింతలేక యతి ♦ సాధ్వి సరోరుహపత్రనేత్రి నే
ణాంకముఖి న్విలాసవతి ♦ నమ్మఁగఁ బూనె వివేకహీనతన్.

క. నాలుక యెట్లాడెనో యీ
నీలాలక విక్రయింప ♦ నృపతికి మోహం
బేలీల నుడిగె ధైర్యం
బేలాగున బాదుకొనియె ♦ హృదయములోనన్.

ఉ. ఈయెలదిగఁబోఁడి గృప ♦ యించుక గల్గక విక్రయించు నే
న్యాయము మేదినీపతికి ♦ నారయ నక్కర యెంతకల్గినన్
పాయక స్వాపతేయ మొక ♦ భంగి మహిం బడయంగవచ్చుఁ గా
కేయెడనైన నిట్టితరు ♦ ణేందుముఖిం బడయంగవచ్చునే.

వ. అని పల్కుచు నిండియుఁ గొందరు "లోకోభిన్నరుచిః" యను వాక్యంబుగా
నిట్లనిరి.

ఉ. ఈరవివంశదీపకుని ♦ నేటికి నేరము లెన్న భూపతుల్
ధారుణి దొల్లి విప్రులకు ♦ దానము లియ్యరొ విత్తముల్ మహో
దారముతో నొడంబడిరొ ♦ దర్పమునం జలపట్టి యీగతిన్
ఘోరవిపత్పరంపరలఁ ♦ గుందఁగఁజేయరుగాక క్రూరతన్.

క. కడుభక్తి మ్రొక్కఁబోయిన
గుడి మీఁదంబడినయట్లు ♦ కువలయపతికిన్
బడిబడి దానము లియ్యగఁ
దొడఁబడి కౌశికునిచేతఁ ♦ దొసగులు గలిగెన్.

సీ. కాపట్యమును దీర్ఘ ♦ కోపంబు గర్వంబు, యతుల కేటికి మహీ ♦ పతులయెడను
నలఘువివేకశూ ♦ న్యులు భూమిదివిజులు, విపరీతములు వీరి ♦ వృత్తు లెల్ల
విశ్వసింపఁగరాదు ♦ వీరిని న్లైన న, త్యంతమాయావాదు ♦ లగసి చూడ
నుపకార మొనరించు ♦ సురపుణ్యజనులకు, నపకార మొనరింతు ♦ రవరు తెలిచి
తే. బలిదనుజుఁ జేరి వామన ♦ బ్రహ్మచారి
మును పదత్రయమాత్రంబు ♦ భూమి వేడి
యసుర లెల్లను సంతాప ♦ మందునట్లుఁ
బూని త్రోయఁడె పాతాళ ♦ భువనమునకు.

చ. అరయఁగఁ గశ్యపాదివసు ♦ భామరవర్గము జామదగ్నిచే
ధరణీతలంబు సర్వము ను ♦ దంచితలీలఁ బరిగ్రహించి యా
నిరుపమదానకల్పకము ♦ నీరధికోణమునందునైన ను
స్థిరముగనుండనీక యతి ♦ శీఘ్రమున న్వెడలంగఁ ద్రోయఁడే.

ఉ. ఇన్నియు నేల కౌశికము ♦ నీండ్రుఁడు త్రొల్లి వసిష్ఠునింట ని
ష్టాన్నములం భుజించి తుద ♦ నాతని కెగ్గొనరించెఁ బూని నే
డిన్నరనాయకోత్తము న ♦ హీనమతి న్స్వవిధాననిత్యస
త్యోన్నతుఁ జాల లాఘవము ♦ నొందఁగఁ జేయుచు నున్నవాఁ డొగిన్.

తే. అనుచుఁ బల్కుచు నుండంగ ♦ నందులోన
నొక్కకొందఱు పాణిప ♦ యోరుహములు
కర్ణపుటములఁ జేర్చి దుః ♦ ఖముజనింప
విశ్వనాథుని దలఁచిరి ♦ విబుధవంద్య.

క. విత్తముగల దని నరనా
థోత్తమకామినులఁ గొనగ ♦ నుచితం బగునే
వొత్తిలి హారల నుడిగెపు
తొత్తులుగా నేలఁ జాలు ♦ దురె మనబోటుల్.

క. మన మెక్కడ యిప్పనజా
నన యెక్కడ గర్వమున ధ ♦ నం బిడి తెగువం
గొను టెక్కడ తరువుడుగాఁ
బని గొను టెక్కడ తలంప ♦ భావ్యం బగునే.

ఉ. కోరి తలంప సింహమున ♦ కున్నతి సింహమె కాక దండ వెం
పారగ జంబుకం బగునె ♦ హా ద్విపరీతసమస్తధారిణీ
భారముఁ బూని కీర్తిరమఁ ♦ బాయక యాతని కిందుఁ బ్రోవఁగా
శ్రీరమణుండు దేవగణ ♦ సేవ్యుఁడు శంభుఁడు గాక మర్త్యుఁడే.

వ. అని యుగ్గలింపుచు మన కిచ్చేలువ విలువకుఁ గర్తవ్యంబుగా దని పురజనంబులు నిజమందిరంబులకుం జని రంత.

సీ. గాధినందనునిచే ♦ బోధితుండై శనైశ్చరుఁడు మున్నే కాశి ♦ పురికి నరిగి
వికృతమహీసుర ♦ వేషంబుఁ గైకొని, కపటక్రియాస్ఫూర్తి ♦ నిపుణుఁ డగుచు
గణనసేయఁ దరంబు ♦ గానిసమగ్రసం, పద గల్గి యనుభవిం ♦ పంగలేక
పచ్చపైకంబైన ♦ వెచ్చంబు సేయుట, స్వప్నంబునను గాని ♦ వావి గాక
తే. వడ్డి కడువెక్కసంబుగా ♦ నొడ్డి పెక్కు
చోటుల ఋణంబు లిచ్చి ని ♦ ష్ఠురతఁ బూని
కాలకౌశికుఁ డనుపేరఁ ♦ జాల దీన
భావ మెల్లను దనయందుఁ ♦ బాదుకొనఁగ.

ఉ. ఈభువిఁ బాముకుం బలియు ♦ నీగకు కాటును నీక యెంతయుం
లోభపరాయణాత్మకుల ♦ లోనఁ బ్రసిద్ధుఁ డతం డనంగ ని
ష్ప్రాభవవృత్తిఁ బూని కలు ♦ షంబున కోడక మానసంబునం
దా భయమేది యుగ్రతరదానము లోలిఁ బరిగ్రహింపుచున్.

దే. మెలఁగువాఁ డట వచ్చి యా ♦ మేదినీశు
మాట లాలించి మిగుల స ♦ మ్మదము నొంది
దమ్మిడికి నేఁడు నా చేతఁ ♦ దగులఁ బడియెఁ
గౌశికుని ప్రీతినొందింపఁ ♦ గల్గె నాకు.

సీ. ఎను రయ్యె నాడఁబో ♦ యినతీర్థ మద్భుత, మావహిల్లంగ నీ ♦ యవసరమున
గపటకృత్యంబులు ♦ గల్పించి వెఱపించి, బెదరిపోవంగఁ జే ♦ యుదు నృపాలుఁ
గా దేని మదిలోన ♦ గరుణారసము పుట్టి, సుచితవాక్యంబుల ♦ నూరడించి
వక్రించి కులకాంత ♦ విక్రయింపుమ తలంపు, సర్వంబు నుడువుచు ♦ సరసగతుల
తే. నంతలో నేఁడు సెల్లియు ♦ నరిగె నేని
గడమ నిది బొంకు లారయము భూ ♦ కాంతు నుడువు

లనుముఁ గృతనిశ్చయుండు నై ♦ యాక్షణంబు
నృపశిరోమణి ముందట ♦ నిలుచుటయును.

సీ. దేవురింపుచు వాజిఁ ♦ దేరెడు మొగమునుఁ, బటుబాగుచుండెడు ♦ బడుగుతొడలు
పాలిపోలి మోముకం ♦ పును నీను డీకయుఁ, బల్లమీసంబులు ♦ పిల్లకన్ను
చీఁబోతుగడ్డంబు ♦ చెందచూపును జూచి, చివికినకోలయుఁ ♦ జింపిగొడుగు
పాత్రధోవతులును ♦ బంచాంగమును ఫాలతలమున బట్టెవ ♦ ర్ధనము గల్గి

తే. ముష్టియెత్తినధాన్యము ♦ ల్మూడిచి కట్టి
ముష్టిమూటలు మూపునై ♦ మొనసివేళ్ల
హేయమొనరించుమాయామ ♦ హేశు పట్టి
కాలకౌశికుఁ జూచె భూ ♦ పాలకుండు.

వ. చూచి యతనిగెదురుటం బెనఁగొనియున్న యజ్ఞోపవీతంబులకతంబున మహీదేవు నిగా నెఱింగి కరారవిందంబులు మొగిడ్చి వందనంబు చేసిన మందహాసం బావ రించి యారాజమందారంబునకు నతం డిట్లనియె.

తే. నీదువంశంబునడకయు ♦ నిశ్చయముగఁ
దెలిసినందాక యాశీర్వ ♦ దించరాదు
మాకు నెఱుఁగంగఁ జెప్పుమా ♦ నీకులంబు
వర్తనంబు నిజంబుగా ♦ నలయుఁ దెలియ.

క. ఎవ్వఁడవు నీదుమదిఁ పే
రెవ్వరు నీ వుండుదేశ ♦ మెయ్యది మిగులన్
నివ్వటిలుచు నీస్థలమున
నివ్వనిత న్విక్రయించు ♦ టేయక్కరకున్.

సీ. వివరింప బందికాఁ ♦ డపుడె నున్నాఁడ, వపయనన్నురణచే ♦ నదటు గల్గి
కూలిపనులను జేయు ♦ హోలికాన్వృత్తికి, గాపీకృతంబు నీ ♦ కర్త మగునె
దూరదేశము వోయి ♦ చోరమార్గంబున, బలినిమ్మై దెచ్చిన ♦ పరవధూటిఁ
గలుషంబులకుఁదోలం ♦ గ.క భార్యయనిపల్కి, విక్రయించుటమాకు ♦ విశదమయ్యె

తే. ఆరెకులు చూచి రేని మ ♦ హాపత్రిసూద
మీవిలాపిని విడిచి నీ ♦ వెచటి కైన

వేఁగ మఱుగుము కాదేని ♦ విశ్వసించి
పూని నాయుపదేశించు ♦ బుద్ధి వినుము.

ఉ. బానిసగాఁగ నీవికచ ♦ పద్మదళేక్షణ ధారవోసి స
న్మానము మీఱ మా కొసఁగు ♦ మా భవదీతాకృతాపరాధముల్
పూనిక నేము గైకొని ప్ర ♦ భుత్వము గానఁ బడంగ సల్పి యొ
వ్వానికి లొంగ కెంత దొర ♦ వచ్చిన గాచెద నిన్ను సూరిమిన్.

క. అని యీగతిఁ బల్లరుపులు
గొనకొని యరువంగ విప్ర ♦ కులజునితోడన్
మనుజేంద్రుఁ డధిక ధైర్యం
బున నిట్లని పల్కె శంక ♦ బొందక తెలివిన్.

మ. అవివేకంబున నీప్రలాపము లదే ♦ లా పల్కె దీలాగునన్
రవివంశుండఁ ద్రిశంకునందనుఁడ నే ♦ రాజ్యంబుఁ బాలించుచో
భువిలో నెన్నఁడుఁ జోరవాక్యము వినన్ ♦ భూదేవ యిన్నాళ్ళకుం
జెవిదాక న్మదిలో నసహ్యములు నీ ♦ చేత న్మహాదోషముల్.

చ. అతిశయరోషసంయుతమ ♦ హాహిభయంకరమండలాగ్రఖం
డితరిపుదంతకుంభతట ♦ నిర్మలమౌక్తికరాశిఁ బూని యా
యతజయలక్ష్మికిం బరిణ ♦ యాంగముగాఁ దలబ్రాలు బోయుపా
త్రితగలక్షత్రవంశజక ♦ రంబులు హాలికవృత్తిఁ గోర్చునే.

చ. భయమున దైన్యమొంది వర ♦ పాలుఁడు వచ్చి మఱుంగు జొచ్చినన్
దయదళుకొత్తగా నభయ ♦ దానమనూనముగాఁగ నిచ్చి ని
శ్చయగతితోడఁ బ్రోచు టది ♦ క్షత్రియనాయకుధర్మ మెన్న న
న్నియును బరిత్యజించి మహి ♦ నిర్జరుచాటున నుండఁ బాడియే.

క. ఈలాగున జరియించిన
సేలా ధరియింప నిల్లు ♦ నినువులు పిలుచన్
వాలు కరవాలు నసువులు
కేల ఘనశ్రీలు విమల ♦ కీర్తులు మేలౌ.

క బిట్టపను మోసి వచ్చిన
బట్టుగ ధైర్యంబువదలి ♦ పలుమరు మిగులన్

# సంవత్సర సిద్ధాన్త పంచాఙ్గమ్

మంచి కాగితము! శుద్ధప్రతి!! చక్కని అచ్చు!!!

అమృతాంజనం డిపోవారి మందులను కొనువారలకు

ఉచితము.

వలయువారు అర్థణాచీటిని పంపుకొనవలయును.

## అమృతాంజనము

## అన్ని నొప్పులకు లోకవిఖ్యాతమైన పరమామృతము.

చక్కనిడబ్బీతో సహా సీసా 1కి రు. 0-8-0 డజను రు. 5-4-0

| తామరతైలం | పండ్లపొడి | మోహినితైలం |
|---|---|---|
| వెల డబ్బీ 1కి 0-6-0 | వెలడబ్బీ 1కి 0-2-0 | 5 తులముల నూనెగల |
| డజను 1కి 3-[illegible]-0 | డజను 1కి 1-2-0 | సీసా 1కి రు. 0-12-0 |

వి.పి. ఖర్చులు ప్రత్యేకం.
అమృతాంజనండిపో,
9, జహాంగీరువీధి, మద్రాస్

మందుల కేటలాగు ఉచితముగా పంపుదురు.
అమృతాంజనం డిపో,
109, పేరీరోడ్డు పోర్టు, బొంబాయి.

## సంవత్సరాదిసంచిక

చిత్రపటములతో చక్కగా ముద్రింపబడినది.

కోరువారు వెంటనే వ్రాసుకొనవలయును.

## దినపత్రిక చందాదారులకుచితము.

9, జహాంగీరు వీధి, జార్జిటవున్, మదరాసు.

